రిపోర్టర్లు కావలెను

తొలి సమయం

తెలుగులో రాయగల సమర్థత, సమాజం పట్ల అవగాహన ఉంటే చాలు.

తెలుగు రాష్ట్రాలలో సంచలనాలు సృష్టిస్తున్న 'తొలి సమయం' మీకు సరైన వేదిక.. అన్ని జిల్లాల, మండలాల మరియు నియోజకవర్గాల పరిధిలో పనిచేసేందుకు అవకాశం కల్పిస్తోంది. రిపోర్టర్లు కావాలి.

ఇంకెందుకు ఆలస్యం...

9000689544, 7569944360 నంబర్లకు వాట్సాప్‌లో మీ బయోడేటాను పంపండి.

దిన పత్రిక

# తొలి సమయం

వాస్తవమే గమ్యం! గమనం!!

సంపుటి : 02 సంచిక : 249 ఆదివారం 21-09-2025 ఎడిటర్ వేముల అయోధ్య రాములు పేజీలు : 6 వెల : 5/-

## ప్రజల ఐక్యతకు
# బతుకమ్మ పండుగ నిదర్శనం



- సిఎం రేవంత్ రెడ్డి
- ఆడబిడ్డలందరికీ సిఎం రేవంత్ రెడ్డి శుభాకాంక్షలు
- వరంగల్‌లోని వెయ్యి స్తంభాల గుడిలో నేడు బతుకమ్మ సంబురాలు ప్రారంభం
- సర్వాంగ సుందరంగా ముస్తాబు
- ఈ వేడుకలకు హాజరు కానున్న మంత్రులు

తెలంగాణ సాముహిక జీవన విధానానికి, కష్టసుఖాలను కలిసి పంచుకునే ప్రజల ఐక్యతకు బతుకమ్మ పండుగ నిదర్శనమని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అన్నారు. పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధిస్తూ మహిళలు అత్యంత వైభవంగా నిర్వహించుకునే గొప్ప పండుగ బతుకమ్మ అని పేర్కొన్నారు. ఆదివారం నుంచి ప్రారంభమవుతున్న బతుకమ్మ పండుగ సందర్భంగా తెలంగాణ ఆడబిడ్డలందరికీ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ సంస్కృతి సంప్రదాయలకు ఆడపడుచుల ఔన్నత్యానికి ప్రతీక అయిన బతుకమ్మ పండుగను ఆడపడుచులందరూ కలిసి సంతోషంగా జరుపుకోవాలని ఆయన ఆకాంక్షించారు. ఎంగిలిపూల నుంచి సద్దుల వరకూ తొమ్మిది రోజులు బతుకమ్మ ఆట పాటలతో అందరూ ఆనందోత్సాహాల మధ్య ఈ పండుగను జరుపుకోవాలన్నారు. రాష్ట్ర ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని, అందరూ ఆనందంగా ఆరోగ్యంగా ఉండాలని గౌరమ్మను రేవంత్‌రెడ్డి ప్రార్థించారు. ప్రకృతితో మమేకమైన తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల ఔన్నత్యాన్ని బతుకమ్మ పండుగ విశ్వవ్యాప్తంగా చాటుతోందని రాష్ట్ర పర్యాటక, సాంస్కృతిక శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, మహిళా శిశు సంక్షేమ శాఖ మంత్రి డా. దనసరి సీతక్క, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అన్నారు. తెలంగాణ ఆడబిడ్డలందరికీ ఈ సందర్భంగా బతుకమ్మ శుభాకాంక్షలు తెలిపారు. తెలంగాణ ప్రజలందరి బతుకుల్లో వెలుగులు నింపుతూ, మరింతగా సుఖ సంతోషాలతో జీవించేలా దీవించాలని కోరారు. బతుకమ్మ పండగను సంప్రదాయ బద్ధంగా జరుపుకోవాలని అన్నారు. కాగా ఆదివారం నుంచి ఆడబిడ్డల ఆత్మగౌరవ అడ్డ ఓరుగల్లు గడ్డ మీద బతుకమ్మ సంబురాలను ప్రభుత్వం అధికారికంగా నిర్వహిస్తోంది. బతుకమ్మ ప్రారంభ వేడుకలకు చారిత్రక వేయి స్తంభాల గుడి సర్వాంగ సుందరంగా ముస్తాబైంది. ఈ ఆరంభ వేడుకల్లో మంత్రులు జూపల్లి, కొండా సురేఖ, సీతక్క పాల్గొననున్నారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్వహించనున్న బతుకమ్మ వేడుకలు వరంగల్ పట్టణంలోని వెయ్యి స్తంభాల గుడిలో ప్రారంభం కానున్నాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో తమ ప్రభుత్వం ఈ ఉత్సవాలను మరింత వైభవంగా నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేసిందని వారు తెలిపారు. సకల జనులు, సబ్బండ వర్ణాలు కలిసి ఐక్యత స్ఫూర్తిని చాటేలా రాష్ట్రవ్యాప్తంగా కార్యక్రమాలు రూపొందించిందని అన్నారు. చారిత్రక ప్రదేశాలు, ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, వారసత్వ కట్టడాలు, పర్యాటక ప్రాంతాల్లో తొమ్మిది రోజుల పాటు బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నహాలు చేసిందని మంత్రులు తెలిపారు. మన తల్లులు, అక్కాచెల్లెళ్లు భక్తి శ్రద్ధలతో అలంకరించే బతుకమ్మలు కేవలం పూల సమాహారమే కాదని, అవి తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలు, సామూహిక జీవన సౌందర్యానికి సజీవ రూపమని పేర్కొన్నారు. చారిత్రక ప్రదేశాలు, ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు, వారసత్వ కట్టడాలు, పర్యాటక ప్రాంతాల్లో 9 రోజుల పాటు బతుకమ్మ ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు ప్రభుత్వం సన్నహాలు చేసిందని మంత్రులు పేర్కొన్నారు.

రాష్ట్ర వ్యాప్తంగా ఇదీ బతుకమ్మ ఉత్సవాల షెడ్యూల్

ఈ నెల 21న వరంగల్‌లోని వేయి స్తంభాల గుడిలో సాయంత్రం %–% బతుకమ్మ ఉత్సవాలు ప్రారంభోత్సవం, హైదరాబాద్ శివారులో ఉదయం మొక్కలు నాటడం, ఈ నెల 22న హైదరాబాద్‌లోని శిల్పరామం, మహబూబ్‌నగర్‌లోని పిల్లలమర్రి, ఈ నెల 23న నాగార్జునసాగర్ బుద్ధవనం, ఈ నెల 24న భూపాలపల్లి కాళేశ్వర ముక్తేశ్వర ఆలయం, కరీంనగర్ సిటీ సెంటర్, 25న భద్రాచలం ఆలయంలో, జోగులాంబ అలంపూర్, గద్వాల, హైదరాబాద్ %–% బతుకమ్మ ఆర్ట్ క్యాంప్ స్టేట్ ఆర్ట్ గ్యాలరీ, 26న నిజామాబాద్ అలీ సాగర్ రిజర్వాయర్, ఆదిలాబాద్, మెదక్, నెక్లెస్ రోడ్, హైదరాబాద్‌లో ఉదయం %–% సైకిల్ ర్యాలీ, 27న నెక్లెస్ రోడ్, ట్యాంక్‌బండ్ వద్ద ఉదయం మహిళల బైక్ ర్యాలీ, సాయంత్రం ఐటి కారిడార్, హైదరాబాద్‌లో – బతుకమ్మ కార్నివల్, 28న హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో– గిన్నీస్ వరల్ రికార్డ్ కార్యక్రమం కింద 10,000కి పైగా

మిగతా 2లో



## మహిళాశక్తికి
# వందనం

- త్వరలో మరిన్ని మహిళా సంఘాలకు అవకాశం
- కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేస్తాం
- మహిళా ' శక్తి' కి ఎన్ని కోట్లయినా ఖర్చు చేస్తాం

మెప్మా ద్వారా 41.51 కోట్ల రూపాయలు వడ్డీ లేని రుణాలు మొత్తం చెక్కు రూపంలో అందచేస్తున్నామని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్ జూబ్లీహిల్స్ నియోజకవర్గంలో 8,130 మంది మహిళలు ఈ కార్యక్రమం ద్వారా లబ్ధి పొందుతున్నారని డిప్యూటీ సీఎం వివరించారు. ౧– మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకొని అత్యంత శక్తివంతులుగా ఇదిగేందుకు ఎన్ని కోట్లయినా ఖర్చు చేసేందుకు ఇందిరమ్మ ప్రభుత్వం సిద్ధంగా ఉందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అన్నారు. శనివారం జూబ్లీహిల్స్ నియోజకవర్గం యూసఫ్ గూడాలో స్వయం సహాయక సంఘాల మహిళలకు వడ్డీ లేని రుణాల పంపిణీ కార్యక్రమంలో డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క పాల్గొన్నారు. హైదరాబాద్ నగరానికి సంబంధించి 63 లక్షల మంది సభ్యులు ఉంటే జిహెచ్‌ఎంసి పరిధిలో 30 సర్కిల్స్‌లో 50,764 సంఘాల్లో 5,09,957 మంది సభ్యులు ఉన్నారని డిప్యూటీ సీఎం తెలిపారు. ఈ సంఖ్యను రాబోయే రోజుల్లో గణనీయంగా

మిగతా 2లో



# వీసా ఛార్జీల పెంపుదల తెలంగాణకు తీవ్ర నష్టం

- హెచ్-1బీ వీసా రుసుంను ఏటా లక్ష డాలర్లకు పెంచితే కేంద్రం ఎందుకు మౌనం
- హెచ్ 1బీ వీసా పొందేవారిలో 72 నుంచి 73 శాతం మంది భారతీయులే
- ట్రంప్ ఆలోచన తీరు ఆయన ప్రియ మిత్రుడు మోడీకే తెలియాలి
- హెచ్-1బీ వీసా ఫీజును పెంచితే స్పందించకపోవడం వెనుక మర్మమేంటి..?

హైదరాబాద్: అమెరికా అధ్యక్షుడు ట్రంప్ ఆలోచన తీరు ఆయన ప్రియ మిత్రుడు ప్రధాని మోదీకే బాగా తెలుసని రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. హెచ్–1బీ వీసా రుసుంను ఏటా లక్ష డాలర్లకు పెంచితే కేంద్రం ఎందుకు మౌనంగా ఉంటుంది దీని వెనుకున్న మర్మమేంటి? అని శనివారం డా. బీఆర్ అంబేద్కర్ తెలంగాణ సచివాలయంలో నిర్వహించిన పాత్రికేయ సమావేశంలో ఆయన ప్రశ్నించారు. హెచ్ – 1బీ వీసా పొందేవారిలో సుమారు 72 నుంచి 73 శాతం మంది భారతీయులేనని, ఈ ప్రభావం భారత్ పైనే అధికం ఉంటుందని

మిగతా 2లో

# భారత్ యుద్ధానికి దిగితే పాక్‌కు అండగా సౌదీ పోరాటం: ఖవాజ్ ఆసిఫ్

న్యూఢిల్లీ : పాకిస్థాన్–సౌదీ అరేబియా మధ్య ఇటీవలే రక్షణ ఒప్పందం కుదిరిన సంగతి తెలిసిందే. ఈ ఒప్పందంపై పాక్ రక్షణ మంత్రి ఖవాజ్ ఆసిఫ్ మాట్లాడుతూ కీలక వ్యాఖ్యలు చేశారు. భారత్‌తో ఉద్రిక్తతల సమయంలో సౌదీ అండగా ఉంటుందని పేర్కొన్నారు. ఓ వార్తా సంస్థకు ఇచ్చిన ఇంటర్వ్యూలో ఆసిఫ్ మాట్లాడారు. పాక్‌భారత్ మధ్య ఉద్రిక్తతలు తలెత్తినప్పుడు సౌదీ దళాలు మీకు తోడుగా నిలబడతాయా అన్న ప్రశ్నకు కచ్చితంగా అందులో ఎలాంటి సందేహం లేదని బదులిచ్చారు. పాక్, సౌదీ ఏ దేశాన్ని దురాక్రమణదారుగా పేర్కొనలేదు. ఈ ఒప్పందం కేవలం ఇరువైపులా ఒక రక్షణ గోడలాంటిది. ఇరుదేశాల్లో దేని మీదైనా మరో దేశం దురాక్రమణకు పాల్పడితే సంయుక్తంగా కలిసి పరిష్కరించుకుంటాం. ఈ ఒప్పందం దురుద్దేశంతో చేసుకున్నది కాదు. కానీ ఎవరైనా తమను బెదిరించాలని చూసినప్పుడు కూడా ఇది అమల్లోకి వస్తుంది అని ఆసిఫ్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా పాక్ అణ్వాయుధాలను సౌదీ కూడా ఉపయోగించుకోవచ్చని తెలిపారు. ఈ ఒప్పందంపై భారత విదేశాంగ శాఖ కూడా స్పందించింది. జాతీయ భద్రతతో పాటు ప్రాంతీయ, ప్రపంచ స్థిరత్వంపై ఈ ఒప్పందం పరిణామాలు ఎలా ఉంటాయనే దానిపై అధ్యయనం చేస్తున్నామని

మిగతా 2లో

# భారతీయులకు షాక్ ఇచ్చిన ట్రంప్



2లో

# ప్రజల జేబులు కొట్టడానికే 'రోడ్ సేఫ్టీ సెస్': కేటీఆర్

- కొత్త వాహనాలపై రోడ్ సేఫ్టీ సెస్ విధింపుపై కేటీఆర్ ఆగ్రహం
- ప్రభుత్వ ఖజానా నుంచి నిధులు ఇవ్వకుండా ప్రజలపై భారం మోపడం ఏంటని ఫైర్
- వాహనాన్ని బట్టి రూ. 2 వేల నుంచి రూ. 10 వేల వరకు అదనపు వసూలు



2



# బలహీన ప్రధాని నిర్వాకంతోనే వీసా పిడుగుపాటు: ఖర్గే

హైదరాబాద్ : హెచ్1బి వీసాలపై అమెరికా అధ్యక్షులు ట్రంప్ పిడుగుపాటు నిర్ణయం బలహీన ప్రధాని చేతకానితనమే అని కాంగ్రెస్ పార్టీ ఘాటుగా స్పందించింది. ప్రధాని మోడీ తరచూ కీలక విషయాలపై ఏదో వ్యూహాత్మకం అన్నట్లు నిమ్మకునీరెత్తినట్లుగా వ్యవహరించడం, వాగ్దాడంబర ప్రేలాపనలకు దిగడం పరిస్థితిని విషమింపచేసిందని కాంగ్రెస్ అధ్యక్షులు మల్లిఖార్జున ఖర్గే విమర్శించారు. మోడీ వ్యవహార శైలి దేశానికి భారం అవుతోందని, యువతపై ప్రభావం

మిగతా 2లో

# రాజకీయాల్లో తొక్కుకుంటూ వెళ్లాల్సిందే:



2

దిన పత్రిక
తొలి సమయం
ఆదివారం 21 సెప్టెంబర్ 2025

# ప్రజల ఐక్యతకు బతుకమ్మ పండుగ నిదర్శనం

మహిళలతో 50 అడుగుల బతుకమ్మ ఏర్పాటు, ఈ నెల 29న హైదరాబాద్‌లోని పీపుల్స్ ప్లాజా వద్ద %-% ఉత్తమ బతుకమ్మ పోటీలు, సరస్ ఫెయిర్‌తో, రెసిడెంట్ వెల్ఫేర్ అసోసిమేషన్స్, హైదరాబాద్ సాఫ్ట్‌వేర్ ఎంటర్‌ప్రైజెస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో హైదరాబాద్, రంగారెడ్డి ప్రాంతంలో %-% బతుకమ్మ కార్యక్రమం, పోటీలు నిర్వహిస్తారు. ఈ నెల 30న ట్యాంక్‌బండ్‌పై %-% గ్రాండ్ ఫ్లోరల్ పరేడ్, వింటేజ్ కారు ర్యాలీ, బతుకమ్మ లైటింగ్ ఫ్లోట్స్, ఇకెబానా %-% జపనీయుల ప్రదర్శన, సెక్రటేరియట్ వద్ద 3డి మ్యాప్ లేజర్ షో నిర్వహించేందుకు ప్రభుత్వం ఏర్పాట్లు చేసింది. ఈ నెల 23 న మేడారంకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వెళ్లనున్నారు. అభివృద్ధిపై క్షేత్రస్థాయిలో సందర్శించి సమ్మక్క సారలమ్మ పూజారులను సిఎం సంప్రదించనున్నారు. శనివారం మేడారం అభివృద్ధి ప్రణాళికపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించారు. పూజారుల సూచనల మేరకు వారి ఆమోదంతో అభివృద్ధిపై డిజైన్లను ముఖ్యమంత్రి విడుదల చేస్తారు. మేడారం జాతర పనులకు సంబంధించి టెక్నికల్ కమిటీని ఏర్పాటు చేయాలని సిఎం అధికారులను ఆదేశించారు. పూజారులు కోరిన విధంగా ప్రస్తుతం ఉన్న ఆలయ ఆవరణను మరింత విస్తరించాలని ప్రభుత్వం ఆశిస్తోంది. గద్దెలను యథాతథంగా ఉంచి సంప్రదాయాలను తూచా తప్పకుండా గౌరవించాలని సిఎం రేవంత్‌రెడ్డిఆదేశించారు. గిరిజన సంప్రదాయం ఉట్టిపడేలా స్వాగత తోరణం డిజైన్లు ఉండాలని, ఆలయం పరిసర ప్రాంతాల్లో ఆ ప్రాంత సంప్రదాయ వృక్షాలు ఉండేలా చర్యలు తీసుకోవాలని సీఎం అధికారులను ఆదేశించారు. 23న సీఎంతో పాటు మేడారం కు మంత్రులు, గిరిజన ఎంపీలు, ఎంఎల్సీలు, ఎమ్మెల్యేలు, సంబంధిత అధికారులు వెళ్లనున్నారు. మేడారం జాతర పనులపై 23 న మేడారంలో సీఎం రేవంత్ రెడ్డి సమీక్షించనున్నారు. ఇప్పటికే స్పెషల్ పార్టీ పోలీసులు, గ్రేహౌండ్స్ దళాలు దట్టమైన అటవీ ప్రాంతం జల్లెడ పడుతుండగా, జిల్లా పోలీస్ యంత్రాంగం ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ముందస్తు చర్యలు తీసుకుంటున్నారు. ఈ నెల 16 న ముఖ్యమంత్రి మేడారంలో పర్యటించాల్సి ఉండగా అనివార్య కారణాలవల్ల సీఎం పర్యటన వాయిదా వేశారు.

# వీసా ఛార్జీల పెంపుదల తెలంగాణకు తీవ్ర నష్టం

వివరించారు. 2024- 2025 ఆర్థిక సంవత్సరంలో భారత్ కు రికార్డు స్థాయిలో 135.46 బిలియన్ డాలర్ల రెమిటెన్స్ వచ్చాయని ఇందులో అమెరికా వాటా 27.7 శాతం అన్నారు. ట్రంప్ తాజా నిర్ణయంతో మనకొచ్చే రెమిటెన్స్ తగ్గిపోతాయని, ఆ ప్రభావం మన విదేశీ మారక ద్రవ్య నిల్వలపై పడుతుందని చెప్పారు. ఈ విషయం తెలిసినా ముందస్తుగా అమెరికాతో సంప్రదింపులు జరిపి సమస్యను పరిష్కరించేందుకు కేంద్రం చొరవ చూపలేదని, కనీసం ప్రస్తుతం ఉన్న అమెరికాలో ఉన్న హెచ్- 1బీ వీసాదారులకు మినహాయింపులను సాధించడంలోనూ విఫలమయ్యిందని విమర్శించారు. భారత్ కు నష్టం చేకూర్చేలా ఇప్పటికే 50 శాతం టారిఫ్ : నష్టం చేకూర్చేలా ట్రంప్ ఇప్పటికే 50 శాతం టారిఫ్ విధించారని, ఇప్పుడేమో హెచ్ %-% 1బీ వీసా ఫీజును పెంచారని అన్నారు. మన ఆర్థిక వ్యవస్థకు నష్టం జరుగుతున్నా ప్రధాని నరేంద్ర మోదీ మాత్రం స్పందించడం లేదన్నారు. పైగా ఇది మన మంచికే అంటూ వ్యాఖ్యానించడం దురదృష్టకరమని అన్నారు. ఇప్పటికైనా ప్రధాని మోదీ, విదేశాంగ మంత్రి మేల్కోని సమస్య పరిష్కారానికి నేరుగా అమెరికాతో చర్చించాలని కోరారు. కనీసం ఇప్పటికే అక్కడున్న హెచ్1బీ వీసాదారులకు తాత్కాలిక మినహాయింపు కల్పించడంపై దృష్టి సారించాలని, భారతీయ ఐటీ నిపుణులకు ప్రత్యేక ఏర్పాట్లు చేయాలని విజ్ఞప్తి చేశారు. రెమిటెన్స్ పై ఆధారపడే కుటుంబాలు, సంస్థల పట్ల సానుకూల నిర్ణయం తీసుకోవాలని, భారతదేశానికి వచ్చే మొత్తం రెమిటెన్స్ లో తెలంగాణ దేశంలో 8.1 శాతం వాటాతో నాలుగో స్థానంలో ఉందని, ట్రంప్ నిర్ణయం వల్ల అధికంగా ప్రభావం పడే రాష్ట్రాల్లో మనది ఒకటని వెల్లడించారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున కేంద్రం దృష్టికి తీసుకెళుతూ ప్రత్యేకంగా లేఖ రాస్తామని వివరించారు. రాష్ట్రాల హక్కులను హరించడంలో బిజీగా ఉన్న కేంద్రానికి మన భారతీయుల గురించి ఆలోచించే తీరిక లేదని ఆరోపించారు. రాజ్యాంగం ప్రకారం భారతదేశం అంటే రాష్ట్రాల సమూహం అని, కేంద్రానికి మాత్రం బీజేపీ అధికారంలో ఉన్న వాటినే రాష్ట్రాలుగా పరిగణిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు.

# ప్రజల జేబులు కొట్టడానికే 'రోడ్ సేఫ్టీ సెస్': కేటీఆర్

తెలంగాణలో కొత్తగా వాహనాలు కొనుగోలు చేసేవారిపై 'రోడ్ సేఫ్టీ సెస్' పేరుతో ప్రభుత్వం అదనపు భారం మోపడాన్ని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తీవ్రంగా తప్పుపట్టారు. ఇది పేద, మధ్యతరగతి ప్రజలను దగా చేయడమేనని ఆయన మండిపడ్డారు. రహదారి ప్రమాదాల నివారణకు సుప్రీంకోర్టు ఇచ్చిన ఆదేశాలను అమలు చేయాల్సింది పోయి, ఆ భారాన్ని ప్రజలపైకి నెట్టడం ప్రభుత్వ ప్రజా వ్యతిరేక వైఖరికి నిదర్శనమని విమర్శించారు. రాష్ట్ర బడ్జెట్ నుంచి నిధులు కేటాయించి రహదారుల భద్రతా ప్రమాణాలను పెంచాల్సిన బాధ్యతను విస్మరించి, అమాయక ప్రజల నుంచి డబ్బులు వసూలు చేయాలని చూడటం దారుణమని కేటీఆర్ అన్నారు. కొత్తగా కొనే ప్రతి వాహనంపై రూ. 2 వేల నుంచి రూ. 10 వేల వరకు సెస్ వసూలు చేయాలన్న నిర్ణయం అత్యంత దుర్మార్గమైన చర్య అని ఆగ్రహం వ్యక్తం చేశారు.'హైడ్రా' వంటి తప్పుడు విధానాలతో ప్రభుత్వ ఖజానాకు గండికొట్టి, ఇప్పుడు ఆ లోటును పూడ్చుకోవడానికే ఇలాంటి పన్నులు వేస్తున్నారని ఆయన ఆరోపించారు. అధికారంలోకి వచ్చి రెండేళ్లు కావస్తున్నా ఇచ్చిన గ్యారెంటీలను గాలికొదిలేసిన కాంగ్రెస్ ప్రభుత్వం, ఇప్పుడు ప్రజల నుంచి రూ. 270 కోట్లు ముక్కుపిండి వసూలు చేసేందుకు కుట్ర పన్నుతోందని దుయ్యబట్టారు. కష్టపడి పైసా పైసా కూడబెట్టుకుని, అప్పు చేసి వాహనాలు కొనే సామాన్యుల జేబులు కొట్టే ఇలాంటి చర్యలను ప్రభుత్వం వెంటనే విరమించుకోవాలని కేటీఆర్ డిమాండ్ చేశారు. లేకపోతే ప్రజలు కాంగ్రెస్ సర్కారును క్షమించరని ఆయన హెచ్చరించారు.యువత ఆకాంక్షలను ప్రభుత్వాలు విస్మరిస్తే, ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు వచ్చే ప్రమాదం ఉందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కె.టి. రామారావు హెచ్చరించారు. దేశ యువత ఆకాంక్షలు ఆకాశాన్ని తాకుతుంటే, పాలకుల ఆలోచనలు మాత్రం పాకిస్థాన్, బంగ్లాదేశ్‌ల చుట్టూనే తిరుగుతున్నాయని విమర్శించారు. ప్రజల మౌలిక భావోద్వేగాలను రెచ్చగొడుతూ, మందిర్-మసీద్, ఎవరు ఏం తింటున్నారు.. ఎవరేం కట్టుకుంటున్నారన్న అంశాలపై ప్రజల దృష్టిని మళ్లించడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విజయం సాధించారని ఆరోపించారు. దేశ భవిష్యత్తుకు కీలకమైన అభివృద్ధి, ఆవిష్కరణలను మోదీ గాలికొదిలేశారన్నారు. చైనా, జపాన్, అమెరికా వంటి పశ్చిమ దేశాలతో పోటీపడి వారిని అధిగమించే ప్రయత్నం చేయాలే తప్ప, మనకన్నా వెనుకబడిన దేశాలతో పోల్చుకుని సంతృప్తి చెందడం సరికాదని పేర్కొన్నారు.సోషల్ మీడియాలో చురుగ్గా ఉండే యువత, రాజకీయాల్లోకి కూడా రావాలని కెటిఆర్ చెప్పారు. రాజకీయాలు యువత భవిష్యత్తును నిర్ణయిస్తున్నప్పుడు, యువత ఎందుకు రాజకీయాలను నిర్ణయించలేరు..? అని యువతకు పిలుపునిచ్చారు. ప్రపంచం అంతా ముసలితనంలో ఉంటే భారతదేశం మాత్రం యవరక్తంతో ఉరకలెత్తుతోందని అన్నారు. ఈ యువశక్తిని దేశ నిర్మాణానికి వాడుకోవడంలో పాలకులు విఫలమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 1985లో చైనా, భారత ఆర్థిక వ్యవస్థలు దాదాపు సమానంగా ఉండేవని, అప్పుడు చైనా తలసరి ఆదాయం 300 డాలర్లు అయితే మనది 500 డాలర్లు అని పేర్కొన్నారు. కానీ, 40 ఏళ్ల తర్వాత చూస్తే, ఇండియా ఆర్థిక వ్యవస్థ 4 ట్రిలియన్ డాలర్లకే పరిమితం అయితే, చైనా 20 ట్రిలియన్ డాలర్లకు ఎదిగిందని వివరించారు. ఇప్పుడు చైనా తలసరి ఆదాయం 13,000 డాలర్లు అయితే మనది కేవలం 2,700 డాలర్లే అని పేర్కొన్నారు. చైనా మనల్ని ఎలా దాటిపోయిందో ప్రతి ఒక్కరూ ఆలోచించాలని కోరారు. అమెరికా, యూరప్‌లతో చైనా పోటీపడితే, మనం మాత్రం పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లతో పోల్చుకుని మురిసిపోతున్నామని అన్నారు. అణుబాంబు దాడితో సర్వనాశనమైన జపాన్, కేవలం 23 ఏళ్లలోనే విధ్వంసం నుంచి వికాసం వైపు పయనించిందని గుర్తుచేశారు. 1945లో హీరోషిమా, నాగసాకిలపై అణుదాడి జరిగి లక్షలాది మంది చనిపోయినా జపాన్ కుంగిపోలేదన్నారు. ఎన్నో భౌగోళిక అననుకూలతలు ఉన్నా, ప్రకృతి వైపరీత్యాలు ముంచెత్తినా వాటన్నింటిని తట్టుకుని అద్భుత ఆవిష్కరణలు, పారిశ్రామికీకరణతో నేడు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా జపాన్ ఎదిగిందని పేర్కొన్నారు. జపాన్ సాధించినప్పుడు భారతదేశం ఎందుకు సాధించలేకపోయిందో ప్రతీ ఒక్కరు ఆలోచించాలని కోరారు. గత పదేళ్లలో తెలంగాణ సాధించిన ప్రగతిని కెటిఆర్ సోదాహరణలతో వివరించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం తెలంగాణలో ఉందని, ప్రపంచంలోనే అమెజాన్‌కు అతిపెద్ద క్యాంపస్ హైదరాబాద్‌లో ఉందని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఇన్నోవేషన్ క్యాంపస్ (టీ-హబ్) హైదరాబాద్‌లో ఉందని, కేవలం 10 సంవత్సరాల్లోనే తెలంగాణ ఇన్ని చేయగలిగినప్పుడు, మిగతా భారతదేశం ఎందుకు చేయలేకపోయిందని నిలదీశారు.యువత ఆకాంక్షలను ప్రభుత్వాలు విస్మరిస్తే, ప్రభుత్వాలకు వ్య తిరేకంగా ఉద్యమాలు వచ్చే ప్రమాదం ఉందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కె.టి.రామారావు హెచ్చరించారు. దేశ యువత ఆకాంక్షలు ఆకాశాన్ని తాకుతుంటే, పాలకుల ఆ లోచనలు మాత్రం పాకిస్థాన్, బంగ్లాదేశ్‌ల చు ట్టూనే తిరుగుతున్నాయని విమర్శించారు. ప్రజల మౌలిక భావోద్వేగాలను రెచ్చగొడుతూ, మందిర్-మసీద్, ఎవరు ఏం తింటున్నారు.. ఎవరేం కట్టుకుంటున్నారన్న అంశాలపై ప్రజల దృష్టిని మళ్లించడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ విజయం సాధించారని ఆరోపించారు. దేశ భవిష్యత్తుకు కీలకమైన అభివృద్ధి, ఆవిష్కరణలను మోడీ గాలికొదిలేశారన్నారు. చైనా, జపాన్, అమెరికా వం టి పశ్చిమ దేశాలతో పోటీపడి వారిని అధిగమిం చే ప్రయత్నం చేయాలే తప్ప, మనకన్నా వెనుకబడిన దేశాలతో పోల్చుకుని సంతృప్తి చెందడం సరికాదని పేర్కొన్నారు. ఓ ప్రైవేట్ ఛానల్‌లో నిర్వహించిన 'యువ' 2025 ది ముంబయి చాప్టర్' సదస్సులో కెటిఆర్ ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. జెన్-జీ ఆలోచనలు, దేశ యువత ఆకాంక్షలు, ప్రభుత్వాల పాత్ర వంటి అంశాలపై తనదైన శైలిలో అద్భుతంగా ప్రసంగించి సభికులను ఆకట్టుకున్నారు. ప్రస్తుత తరం యువత (జెన్-జీ) కేవలం డిజిటల్ మీడియాకే పరిమితం కావద్దని, సమాజం పట్ల అపారమైన బాధ్యతతో పనిచేయాలని అన్నారు. జెన్-జీ శక్తిని తక్కువ అంచనా వేయద్దని పాలకులను హెచ్చరించారు. తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం 400 ఎకరాల అటవీ భూమిని అమ్మాలని ప్రయత్నిస్తే, సెంట్రల్ యూనివర్సిటీ విద్యార్థులు అద్భుతంగా పోరాడి ప్రభుత్వ మెడలు వంచిన విషయాన్ని గుర్తుచేశారు. చివరికి సుప్రీంకోర్టు జోక్యం చేసుకుని ఆ భూముల విక్రయాన్ని నిలిపివేసిందన్నారు. దే జెన్-జీ పవర్ అని వ్యాఖ్యానించారు.సోషల్ మీడియాలో చురుగ్గా ఉండే యువత, రాజకీయాల్లోకి కూడా రావాలని కెటిఆర్ చెప్పారు. రాజకీయాలు యువత భవిష్యత్తును నిర్ణయిస్తున్నప్పుడు, యువత ఎందుకు రాజకీయాలను నిర్ణయించలేరు..? అని యువతకు పిలుపునిచ్చారు. ప్రపంచం అంతా ముసలితనంలో ఉంటే భారతదేశం మాత్రం యవరక్తంతో ఉరకలెత్తుతోందని అన్నారు. ఈ యువశక్తిని దేశ నిర్మాణానికి వాడుకోవడంలో పాలకులు విఫలమవుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. 1985లో చైనా, భారత ఆర్థిక వ్యవస్థలు దాదాపు సమానంగా ఉండేవని, అప్పుడు చైనా తలసరి ఆదాయం 300 డాలర్లు అయితే మనది 500 డాలర్లు అని పేర్కొన్నారు. కానీ, 40 ఏళ్ల తర్వాత చూస్తే, ఇండియా ఆర్థిక వ్యవస్థ 4 ట్రిలియన్ డాలర్లకే పరిమితం అయితే, చైనా 20 ట్రిలియన్ డాలర్లకు ఎదిగిందని వివరించారు. ఇప్పుడు చైనా తలసరి ఆదాయం 13,000 డాలర్లు అయితే మనది కేవలం 2,700 డాలర్లే అని పేర్కొన్నారు. చైనా మనల్ని ఎలా దాటిపోయిందో ప్రతి ఒక్కరూ ఆలోచించాలని కోరారు. అమెరికా, యూరప్‌లతో చైనా పోటీపడితే, మనం మాత్రం పాకిస్థాన్, బంగ్లాదేశ్‌లతో పోల్చుకుని మురిసిపోతున్నామని అన్నారు.అణుబాంబు దాడితో సర్వనాశనమైన జపాన్, కేవలం 23 ఏళ్లలోనే విధ్వంసం నుంచి వికాసం వైపు పయనించిందని గుర్తుచేశారు. 1945లో హీరోషిమా, నాగసాకిలపై అణుదాడి జరిగి లక్షలాది మంది చనిపోయినా జపాన్ కుంగిపోలేదన్నారు. ఎన్నో భౌగోళిక అననుకూలతలు ఉన్నా, ప్రకృతి వైపరీత్యాలు ముంచెత్తినా వాటన్నింటిని తట్టుకుని అద్భుత ఆవిష్కరణలు, పారిశ్రామికీకరణతో నేడు ప్రపంచంలోనే మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా జపాన్ ఎదిగిందని పేర్కొన్నారు. జపాన్ సాధించినప్పుడు భారతదేశం ఎందుకు సాధించలేకపోయిందో ప్రతీ ఒక్కరు ఆలోచించాలని కోరారు. గత పదేళ్లలో తెలంగాణ సాధించిన ప్రగతిని కెటిఆర్ సోదాహరణలతో వివరించారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఎత్తిపోతల పథకం కాళేశ్వరం తెలంగాణలో ఉందని, ప్రపంచంలోనే అమెజాన్‌కు అతిపెద్ద క్యాంపస్ హైదరాబాద్‌లో ఉందని తెలిపారు. ప్రపంచంలోనే అతిపెద్ద ఇన్నోవేషన్ క్యాంపస్ (టీ-హబ్) హైదరాబాద్‌లో ఉందని, కేవలం 10 సంవత్సరాల్లోనే తెలంగాణ ఇన్ని చేయగలిగినప్పుడు, మిగతా భారతదేశం ఎందుకు చేయలేకపోయిందని నిలదీశారు.సుందర్ పిచాయ్, సత్య నాదెళ్ల వంటి వారు అమెరికన్ కంపెనీలకు సిఇఒలు అయితే మనం సంతోషిస్తాం కానీ, మన దేశం నుంచి ఒక్క ప్రపంచ స్థాయి ఆవిష్కరణ కూడా రాలేదన్న విషయాన్ని గుర్తుంచుకోవాలని కెటిఆర్ అన్నారు. మనకు వెంచర్ క్యాపిటల్ కాదు, అడ్వెంచర్ క్యాపిటల్ కావాలని ఆకాంక్షించారు. మనదేశంలోని 38 కోట్ల జెన్-జీ యువత సరికొత్త ఆలోచనలతో ప్రపంచ గతిని మార్చేందుకు ప్రభుత్వాలతో కలిసి పనిచేయాలని పేర్కొన్నారు. పెట్టుబడి లేకపోవడం కాదు..యువత ఊహాశక్తి, ఆశయాలే వారిని ఆపుతున్నాయంటూ యువతలో కెటిఆర్ స్ఫూర్తి నింపారు. ప్రస్తుతం తెలంగాణలో రీకాల్, రిగ్రెట్, రివోల్ట్ నడుస్తోందన్నారు. ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వ పనితీరును బిఆర్ఎస్ ప్రభుత్వ పనితీరుతో ప్రజలు పోల్చి చూసుకుంటున్నారని చెప్పారు. బిఆర్ఎస్‌ను గెలిపించుకోనందుకు బాధపడుతున్నారని, త్వరలోనే అసమర్థ కాంగ్రెస్ ప్రభుత్వంపై తిరగబడే అవకాశం ఉందని అన్నారు.క్షలను ప్రభుత్వాలు విస్మరిస్తే, ప్రభుత్వాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు వచ్చే ప్రమాదం ఉందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కె.టి. రామారావు హెచ్చరించారు. దేశ యువత ఆకాంక్షలు ఆకాశాన్ని తాకుతుంటే, పాలకుల ఆలోచనలు మాత్రం పాకిస్థాన్, బంగ్లాదేశ్‌ల చుట్టూనే తిరుగుతున్నాయని విమర్శించారు. ప్రజల మౌలిక భావోద్వేగాలను రెచ్చగొడుతూ, మందిర్-మసీద్, ఎవరు ఏం తింటున్నారు.. ఎవరేం కట్టుకుంటున్నారన్న అంశాలపై ప్రజల దృష్టిని మళ్లించడంలో ప్రధానమంత్రి నరేంద్ర మోదీ విజయం సాధించారని ఆరోపించారు

# మహిళాశక్తికి వందనం

పెంచుతామని వెల్లడించారు.హైదరాబాద్ పట్టణంలో పేద మధ్యతరగతి వర్గానికి చెందిన అనేక కుటుంబాలు భర్తతోపాటు భార్య ఏదో ఒక చిరు వ్యాపారం చేస్తూ కుటుంబానికి అండగా నిలబడుతున్నారని తెలిపారు. పెట్టుబడి కోసం వడ్డీ వ్యాపారుల దగ్గర పది రూపాయల వడ్డీకి పెట్టుబడులు తెచ్చుకుంటున్నారని, వీరు చేసిన వ్యాపారం వడ్డీలు కట్టడానికే సరిపోతుందన్నారు. ఐదు సంవత్సరాల్లో రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా చేయడమే రేవంత్ రెడ్డి నాయకత్వంలోని యావత్ క్యాబినెట్ లక్ష్యంగా పెట్టుకుని ముందుకు పోతుందని తెలిపారు. అందులో భాగంగా ప్రతి సంవత్సరం 20 వేల కోట్ల వడ్డీ లేని రుణాలు అందించాలని నిర్ణయిస్తే ప్రతిపక్షాలు, కొద్దిమంది వ్యక్తులు ఇది సాధ్యమేనా అంటూ అవహేళన చేశారని గుర్తు చేశారు. వారందరి అంచనాలు తలకిందులు చేస్తూ మొదటి సంవత్సరమే 21,632 కోట్ల వడ్డీ లేని రుణాలు మహిళా సంఘాలకు అందించి రికార్డు సృష్టించామని, ఇది మా సంకల్పబలం అన్నారు.మీ శ్రమ వృధా కాదు : రాబోయే రోజుల్లో మహిళా సంఘాల సభ్యులు పెట్టుబడుల కోసం ఏ వడ్డీ వ్యాపారి దగ్గరకు వెళ్లాల్సిన పనిలేదన్నారు. మీ శ్రమ వృధా కాదని, డ్వాక్రా సంఘాల్లో ఎంతమంది సభ్యులుగా చేరాలనుకుంటే వారందరినీ చేర్చుకుంటామని భట్టి విక్రమార్క అన్నారు. హైదరాబాద్ మహానగరం తోపాటు రాష్ట్రవ్యాప్తంగా గత పది సంవత్సరాలు వడ్డీ లేని రుణాల అంశాన్ని, మహిళా సాధికారతను గాలికి వదిలేశారని అన్నారు. ఆనాటి కాంగ్రెస్ ప్రభుత్వం ప్రారంభించిన వడ్డీ లేని రుణాల కార్యక్రమాన్ని ఇందిరమ్మ ప్రభుత్వం అధికారంలోకి రాగానే తిరిగి ప్రారంభించిందని వివరించారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దాలన్న లక్ష్యంతో హైదరాబాదులో ఖరీదైన శిల్పారామం మహిళలు వ్యాపారం చేసుకునేందుకు వీలుగా వద్ద వంద దుకాణాలను ప్రజా ప్రభుత్వం కేటాయించిందని తెలిపారు.మరో 450 బస్సులు త్వరలోనే లీజుకు : మహిళా సంఘాల ద్వారా బస్సులు కొనుగోలు చేయించి ఆర్టీసీకి లీజుకు ఇప్పిస్తుందని, ఇప్పటికే 150 బస్సులు లీజుకు ఇప్పించామని, మరో 450 బస్సులు త్వరలోనే లీజుకు కు ఇప్పించే కార్యక్రమం జరుగుతుందన్నారు. మహిళలను మహాలక్ష్మిలుగా చూడాలన్నదే ప్రభుత్వం ఆలోచన అందుకే వారు రాష్ట్రంలో ఎక్కడి నుంచి ఎక్కడికైనా ప్రయాణించేందుకు ఉచిత బస్సు రవాణా సౌకర్యం కల్పించామని డిప్యూటీ సీఎం తెలిపారు. పిల్లలను బడికి పంపడం వైద్యం కోసం ఆసుపత్రికి, గుడికి ఇలా ఏ అవసరం కోసం అయినా మహిళలు ఉచితంగా ప్రయాణం చేయవచ్చని తెలిపారు. ఇది ఉచితంగా జరిగే కార్యక్రమం కాదు ఇప్పటివరకు 222.50 కోట్ల ఉచిత ప్రయాణాలు మహిళలు చేశారని, వారి పక్షాన అందుకు సంబంధించిన 7,422 కోట్ల రూపాయలను రాష్ట్ర ప్రభుత్వం ఆర్టీసీకి చెల్లించిందని వివరించారు. ఉచిత బస్సు ప్రయాణాలతో మహిళలకు ఈ రాష్ట్రంలో 7,000 కోట్ల రూపాయలు ఇప్పటివరకు ఆదా అయ్యాయని భట్టి విక్రమార్క వెల్లడించారు.
పది లక్షల వరకు ఉచిత వైద్యం : రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద ఏ కార్పొరేట్ ఆసుపత్రిలోనైనా పది లక్షల వరకు ఉచిత వైద్యం చేయించుకునే సౌకర్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం కల్పించిందని భట్టి విక్రమార్క అన్నారు. బహిరంగ మార్కెట్లో కిలో 50 రూపాయలు పలుకుతున్న సన్నబియ్యాన్ని రాష్ట్ర ప్రభుత్వం ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున ఉచితంగా అందచేస్తుందని భట్టి వివరించారు. రాష్ట్రవ్యాప్తంగా 96 లక్షల కుటుంబాలకు సన్నబియ్యం పంపిణీ జరుగుతుందన్నారు. కొత్త రేషన్ కార్డుల కోసం, రేషన్ కార్డుల్లో పేర్ల మార్పు కోసం పది సంవత్సరాలుగా తిరిగి తిరిగి అలసిపోయారని, ప్రజా ప్రభుత్వం రాగానే కొత్త కార్డులు మంజూరు చేయడంతో పాటు పేర్ల మార్పులు చేర్పులు చేపట్టిందని చెప్పారు. పేద మధ్యతరగతి కుటుంబాలకు 200 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ సరఫరా చేస్తున్నామని, పేదల పక్షాన రాష్ట్ర ప్రభుత్వమే విద్యుత్ సంస్థలకు నెల నెలా కరెంటు బిల్లులు చెల్లిస్తుందని భట్టి విక్రమార్క తెలిపారు.

## రాజకీయాల్లో తొక్కుకుంటూ వెళ్లాల్సిందే: కవిత

హైదరాబాద్: సుప్రీం కోర్టు స్టే ఉన్నప్పటికీ ఆల్మట్టి ఆనకట్ట ఎత్తు పెంచేందుకు కర్ణాటక సిద్ధమైందని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత తెలిపారు. ఆల్మట్టిపై రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సుప్రీంకోర్టుకు వెళ్లాలని అన్నారు. ఈ సందర్భంగా కవిత మీడియాతో మాట్లాడుతూ..ప్రభుత్వం వెళ్లకుంటే జాగృతి తరపున సుప్రీంకోర్టును ఆశ్రయిస్తానని, మహారాష్ట్ర ఇప్పటికే స్పందించి కోర్టును ఆశ్రయిస్తామని ప్రకటించిందని తెలియజేశారు. ఆల్మట్టి ఎత్తు పెంచితే కృష్ణాలో క్రికెట్ ఆడుకోవడం తప్ప ఏమీ ఉండదని రేవంత్ ప్రభుత్వానికి చురకలంటించారు. పదేళ్లలో ఆర్డిఎస్ తుమ్మిళ్ల, పాలమూరు-రంగారెడ్డి పూర్తి చేసుకోలేకపోయామని ఆవేదన వ్యక్తం చేశారు. సిఎం రేవంత్ రెడ్డి కూడా కృష్ణా ట్రైబ్యునల్ విచారణకు వెళ్లాలని సూచించారు.బిఆర్ఎస్ పార్టీ, మాజీ మంత్రి, ఎమ్మెల్యే హరీశ్ రావు, సంతోష్ సోషల్ మీడియా తన పైనే దాడి చేస్తున్నాయని, సోషల్ మీడియాలో తనపై దాడిని ప్రజలు గమనిస్తున్నారని కవిత పేర్కొన్నారు. బిసి రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయం తీసుకోకపోతే నిరసనలు తెలుపుతామని, ఎమ్మెల్సీ పదవికి రాజీనామా చేశానని..ఆమోదించాలని ఛైర్మన్ ను కోరానని చెప్పారు. ప్రజాస్వామ్యంలో ఎన్ని పార్టీలు ఉంటే అంత మంచిదని, ప్రజాస్వామ్యంలో కొత్త పార్టీలు వస్తే స్వాగతిస్తామని చెప్పారు. రేపు చింతమడకలో జరిగే బతుకమ్మ వేడుకల్లో పాల్గొంటానని స్పష్టం చేశారు.కాంగ్రెస్ లోకి వెళ్లాలన్న ఆలోచన తనకు లేదని, కాంగ్రెస్ పెద్దలు ఎవరూ నన్ను తనను సంప్రదించలేదని అన్నారు. సిఎం ఎందుకలా అంటున్నారో తెలియదని.. భయపడుతున్నారేమో? నని ఎద్దేవా చేశారు. కాళేశ్వరం అంశం లో తప్ప మాజీ మంత్రి హరీష్ రావుపై తనకు వేరే కోపం లేదని, ఇరిగేషన్ పై 2016 లోనే బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసింట్ కెటిఆర్ కు సూచించానని అన్నారు. నేరుగా సిఎంకే ఫైళ్లు వెళ్తున్నాయని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసింట్ కెటిఆర్ కు చెప్పానని తెలిపారు. కిందిస్థాయి కమిటి పరిశీలన, ఆమోదం లేకుండానే సిఎంకు ఫైళ్లు వెళ్లాయని, జస్టిస్ పిసి ఘోష్ కమిషన్ నివేదిక చూస్తే అవన్నీ అర్థమవుతాయని అన్నారు. రాజకీయాల్లోఎవరూ స్పేస్ ఇవ్వరు.. తొక్కుకుంటూ వెళ్లాల్సిందేనని కవిత హెచ్చరించారు.రాజకీయాల్లో ఎవరూ ఎవరికీ చోటివ్వరు అని, తొక్కుకుంటూ ముందుకు వెళ్లాల్సిందేనని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పేర్కొన్నారు. కొత్త పార్టీ ఏర్పాటు విషయమై ఇంకా ఆలోచించలేదని స్పష్టం చేశారు. కాంగ్రెస్‌లోకి వెళతారన్న ప్రచారాన్ని కవిత తిప్పికొట్టారు. తనకు ఆ ఆలోచనే లేదని స్పష్టం చేశారు. ఈ విషయంలో కాంగ్రెస్ పెద్దలు ఎవరూ తనను సంప్రదించలేదని తేల్చిచెప్పారు. సిఎం ఎందుకలా అంటున్నారో తెలియదు అని, భయపడుతున్నారేమో%ొ%? అని పేర్కొన్నారు. తనతో టచ్‌లో ఉన్న బిఆర్ఎస్ నేతలు లిస్టు చాలా పెద్దది అని కవిత అన్నారు. తెలంగాణ జాగృతి కార్యాలయంలో శనివారం కల్వకుంట్ల కవిత మీడియా సమావేశం నిర్వహించారు.అనంతరం మీడియా ప్రతినిధులతో ఇష్టాగోష్టిగా మాట్లాడుతూ, కీలక అంశాలపై స్పందించారు. ఈ సందర్భంగా కవిత మాట్లాడుతూ, కాళేశ్వరం అంశంలో తప్ప హరీష్‌రావుపై తనకు వేరే కోపం లేదని అన్నారు. ఇరిగేషన్‌పై 2016లోనే తన అన్న కెటిఆర్ సూచించానని గుర్తు చేశారు. కిందిస్థాయి కమిటీ పరిశీలన, ఆమోదం లేకుండానే నేరుగా సిఎంకే ఫైళ్లు వెళ్తున్నాయని కెటిఆర్‌కు చెప్పానని అన్నారు. జస్టిస్ పిసి ఘోష్ కమిషన్‌కు హరీష్‌రావు అదే విషయం చెప్పారని, ఆ కమిషన్ నివేదిక చూస్తే అన్నీ అర్థమవుతున్నాయని చెప్పారు.బిఆర్ఎస్ పార్టీ సోషల్ మీడియా, హరీష్ రావు సోషల్ మీడియా, సంతోష్ రావు సీక్రెట్ మీడియా తన మీద దాడి చేస్తున్నాయని కవిత ఆరోపించారు. అందరూ తననే.. టార్గెట్ చేస్తున్నారని పేర్కొన్నారు. బిసి రిజర్వేషన్లపై ప్రభుత్వం తగిన నిర్ణయం సిఎం తీసుకోపోతే నిరసనలు తెలుపుతామని హెచ్చరించారు. 42 శాతం బిసి రిజర్వేషన్లపై నిర్ణయం తీసుకోకుంటే.. ముఖ్యమంత్రి, మంత్రుల ఇళ్ళను ముట్టడిస్తామని ఆమె హెచ్చరించారు. ఎమ్మెల్సీ పదవికి స్పీకర్ ఫార్మాట్‌లోనే రాజీనామా చేసినట్లు చెప్పారు. తన రాజీనామాను ఆమోదించాలని చైర్మన్‌ను కోరినట్లు పేర్కొన్నారు. రాజీనామాకు వారెందుకు ఆలస్యం చేస్తున్నారో తనకు తెలియదని తెలిపారు.బిఆర్ఎస్ ద్వారా వచ్చిన పదవి ఆనాడు ఇప్పుడు వద్దనుకుంటున్నానని అన్నారు.ఎవరైనా రాజకీయ పార్టీ పెట్టుకోవచ్చని, ప్రజాస్వామ్యంలో ఎన్ని పార్టీలుంటే అంత మంచిదని అభిప్రాయపడ్డారు. ఎంతమంది జై బిసి అంటే..అంత మంచిదని పేర్కొన్నారు. బిసిల కోసం అందరం కలసి కొట్లాడుదామని పిలపునిచ్చారు. ఇష్యూ మీద మాట్లాడితే సమాధానం ఇస్తాను.. వ్యక్తిగతంగా విమర్శలు సరికావని పేర్కొన్నారు. సొంత ఊరు ఆహ్వానం ఎప్పుడూ ప్రత్యేకమే అని.. చింతమడకలో బతుకమ్మ వేడుకలకు వెళ్ళటం వెనుక రాజకీయం ఏమీ లేదని స్పష్టం చేశారు. గతేడాది రాజకీయంగా క్లిష్టమైన పరిస్థితుల్లో ఉన్నానని, అందుకే బతుకమ్మ వేడుకల్లో పాల్గొనలేదని వివరించారు. బతుకమ్మ పండుగకు ఒకటి కాదు.. రెండు బతుకమ్మ చీరలు ఇస్తామని సిఎం రేవంత్ అన్నారని గుర్తు చేశారు. బతుకమ్మ పేరుతో మహిళలకు చీరలు ఇవ్వాలి%ొ%కానీ, ఇందిరమ్మ పేరుతో మాత్రం ఇవ్వొద్దని కవిత డిమాండ్ చేశారు.ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోనే ఆల్మట్టి డ్యాం హైట్ పెరగకుండా అప్పుడే సుప్రీం కోర్టు స్టే విధించిందని, సుప్రీంకోర్టు స్టే ఉన్నప్పటికీ ఆల్మట్టి ఆనకట్ట ఎత్తు పెంచేందుకు కర్ణాటక ప్రభుత్వం సిద్ధమైందని కవిత తెలిపారు. ఈ విషయంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ వెంటనే సుప్రీంకోర్టుకు వెళ్లాలని సూచించారు. ప్రభుత్వం వెళ్లకుంటే జాగృతి తరపున అత్యున్నత న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామని హెచ్చరించారు. మహారాష్ట్ర ఇప్పటికే స్పందించి కోర్టును ఆశ్రయిస్తామని ప్రకటించిందని గుర్తు చేశారు. ఆల్మట్టి ఎత్తు పెంచితే కృష్ణా నదిలో క్రికెట్ ఆడుకోవడం తప్ప ఏమీ ఉండదని విమర్శించారు.బనకచర్లపై కోర్టుకు వెళతామని అన్నారు. పదేళ్లలో ఆర్‌డిఎస్, తుమ్మిళ్ల, పాలమూరు- రంగారెడ్డి పూర్తి చేసుకోలేకపోయామన్నారు. కృష్ణా ట్రైబ్యునల్ విచారణకు సిఎం రేవంత్ రెడ్డి వెళ్లాలని చెప్పారు.

## భారత్ యుద్ధానికి దిగితే పాక్‌కు అండగా సౌదీ పోరాటం: ఖవాజ్ ఆసిఫ్

తెలిపింది. జాతీయ ప్రయోజనాలను పరిరక్షించేందుకు కట్టుబడి ఉన్నట్టు వెల్లడించింది. కొన్ని నెలల క్రితం పాక్, భారత్ మధ్య ఉద్రిక్తతలు చోటు చేసుకున్న సంగతి తెలిసిందే. ఈ క్రమంలో పాక్, సౌదీల మధ్య రక్షణ ఒప్పందం జరగడం ప్రాధాన్యం సంతరించుకుంది.

## భారతీయులకు షాక్ ఇచ్చిన ట్రంప్

న్యూయార్: భారతీయులకు అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ షాక్ ఇచ్చారు. కొత్త వీసా దరఖాస్తుల రుసుము పెంపుతో టెక్ సంస్థలపై పెను భారం పడనుంది. హెచ్-1బి వీసా దరఖాస్తులపై వార్షిక రుసుంను లక్ష డాలర్లుగా నిర్ణయిస్తూ కార్యనిర్వాహక ఉత్తర్వుపై ట్రంప్ సంతకం చేశారు. హెచ్1బి వీసా లబ్ధిదారులలో 70 శాతం కన్నా ఎక్కువమంది భారతీయులు ఉన్నారు. హెచ్1బి వీసా ద్వారా భారతీయులు అమెరికాలోకి ఎక్కువగా ప్రవేశిస్తున్నారు. 1990లో అమెరికా హెచ్1బీ వీసా విధానం తీసుకరావడంతో మూడేళ్ల నుంచి ఆరేళ్ల మధ్య కాలానికి మంజూరు చేసింది. ప్రతి సంవత్సరం 85 వేల వీసాలను లాటరీ విధానం ద్వారా జారీ చేస్తుంది. ఇకపై అమెరికా వేదికగా పని చేస్తున్న కంపెనీలు విదేశీ నిపుణులను నియమించుకునేందుకు జారీ చేసే ఒక్కొక్క వీసాపై ఏడాదికి లక్ష డాలర్లు చెల్లించాలని ఉత్తర్వులు జారీ చేశారు. కొత్త హెచ్1బి వీసా విధానంతో భారత్‌తో పాటు చైనాపై తీవ్ర ప్రభావం చూపనుంది.
ఈ సందర్భంగా అమెరికా కామర్స్ సెక్రటరీ హొవర్డ్ వివాదాస్పద వ్యాఖ్యలు చేశారు. పనికిరాని వ్యక్తులు అమెరికా రావొద్దని, హెచ్1బి అప్లికేషన్ ఫీజు పెంచే సమయంలో ఘాటు విమర్శలు చేశారు. ఐటి కంపెనీలు అమెరికన్లనే నియమించుకోవాలని, పనికి రాని వ్యక్తులను అమెరికాలోకి రావడాన్ని ఆపేయాల్సిందేనని హొవర్డ్ స్పష్టం చేశారు. హెచ్1బి వీసాలతో అమెరికా వెళ్లేది ఎక్కువగా భారతీయులే ఉండడంతో హొవర్డ్ వ్యాఖ్యలు వారినే అవమానించే విధంగా ఉన్నాయని నెటిజన్లు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు.

## ఐరోపా విమానాశ్రయాలపై సైబర్ దాడి




న్యూఢిల్లీ: లండన్‌లోని హిత్రో, బెల్జియంలోని బ్రస్సెల్స్, జర్మనీలోని బెర్లిన్ సహా అనేక యూరొపియన్ విమానాశ్రయాలు సైబర్‌దాడికి గురయ్యాయి. దీంతో చెక్‌యిన్, బోర్డింగ్ వంటి విమాన సర్వీసులకు తీవ్ర అంతరాయం ఏర్పడింది. సైబర్ నేరగాళ్లు సర్వీస్ ప్రొవైడర్లను లక్షంగా చేసుకోవడంతో ఈ సమస్య తలెత్తింది. దీని ఫలితంగా అనేక విమానాలు ఆలస్యం కావడమేకాక, పలు విమానాలు రద్దయినట్లు అంతర్జాతీయ మీడియా వర్గాలు పేర్కొన్నాయి. ఇది యూరొపియన్ ఖండంలో వేలాది మంది ప్రయాణికులపై ప్రభావం చూపింది. ప్రపంచవ్యాప్తంగా విమానయాన సంస్థలు, విమానాశ్రయాల కోసం ప్రభావిత సిస్టమ్స్‌ను సరిచేసే కాలిన్స్ ఏరోస్పేస్, దాడికి సంబంధించిన సాంకేతిక సమస్యలు కొనసాగుతున్నాయని తెలిపింది. వెళ్లే ప్రయాణికులు ఆలస్యం జరిగే అవకాశం ఉన్న విషయాన్ని గ్రహించాలని హిత్రూ విమానాశ్రయం తెలిపింది. అంతేకాక విమాన స్టేటస్‌ను తెలుసుకోవాలని కోరింది.

దిన పత్రిక
తొలి సమయం
ఆదివారం 21 సెప్టెంబర్ 2025

# మేఘన్న అభయ హస్తం

## షేక్ కాజా కుటుంబానికి ఆర్థిక సాయం




తొలి సమయం, వనపర్తి, సెప్టెంబర్ 20వనపర్తి మున్సిపాలిటీ 4వ వార్డు కుమ్మరి వీధి లో అనారోగ్యంతో మరణించిన షేక్ కాజా కుటుంబానికి 5000 రూపాయలు ఆర్థిక సాయం అందజేసి, వారి కుటుంబానికి అండగా ఉంటానని భరోసా ఇచ్చిన వనపర్తి ఎమ్మెల్యే గౌరవ తూడి మేఘారెడ్డి గారులి

స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులు వనపర్తి %మీూ% గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి గారికి సమాచారం ఇవ్వగా ఎమ్మెల్యే ఆదేశాల మేరకు నియోజకవర్గ సమన్వయకర్త లక్కాకుల సతీష్ గారి సహకారంతో నాలుగో వార్డ్ స్థానిక మాజీ కౌన్సిలర్ పద్మ పరశురాం ఓబీసీ మన్యం కొండ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తల ద్వారా షేక్ కాజా కుటుంబానికి 5000 రూపాయల ఆర్థిక సాయం అందజేయడం జరిగింది. వారి కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇవ్వడం జరిగింది.. ఇట్టి కార్యక్రమంలో ఇందిరమ్మ కమిటీ సభ్యులు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# పాలక మండలితో కలిసి అనంద్రి దర్శనంలో

## వ్యవసాయమార్కెట్ చైర్మెన్...



తొలి సమయం, మహబూబాబాద్ సెప్టెంబర్ 20: గడ్డి అన్నారం వ్యవసాయ మార్కెట్ ఫ్రూట్స్ చైర్మన్, తెలంగాణ స్టేట్ మార్కెట్ కమిటీల గౌరవాధ్యక్షుడు చిలక మధుకర్ రెడ్డి పాలకమండలితో కలిసి జిల్లా కేంద్రంలోని అనంతద్రిస్వామి దర్శించుకున్నరు

# శ్రీ కృష్ణవేణి హైస్కూల్లో ముందస్తుగా

## బతుకమ్మ పండుగ



తొలి సమయం పెబ్బేరు సెప్టెంబర్ 20శ్రీ కృష్ణవేణి హై స్కూల్ పెబ్బేరు నందు ముందస్తుగా బతుకమ్మ పండుగను విద్యార్థులు చాలా అంగరంగ వైభవంగా నిర్వహించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో పాఠశాలప్రధానోపాధ్యాయులు ఏ రాజేందర్ గౌడ్ అధ్యక్షతన కార్యక్రమ ముఖ్య అతిథిగా ఏం రాఘవేందర్ గౌడ్ పాల్గొని తెలంగాణ రాష్ట్రంలో జరుపుకునే సాంప్రదాయమైన చాలా పెద్ద పండుగ బతుకమ్మ పండుగని పండుగ విశిష్టత గురించి బతుకమ్మ ఒక్కొక్కరోజు ప్రత్యేకత గురించి విద్యార్థులకు వివరించడం జరిగింది ఈ యొక్క కార్యక్రమంలో ప్రతి తరగతి నుంచి ఒక్కొక్క బతుకమ్మను తయారుచేసి బతుకమ్మ సాంగ్ లకి పెబ్బేరు సుభాష్ చంద్రబోస్ చౌరస్తా యందు నృత్యాలను చేసి అందరిని అలరించడం జరిగింది అదేవిధంగా ఈ యొక్క కార్యక్రమాలకు తరగతి ఉపాధ్యాయులు రవి హరీష్ అనిల్ రామకృష్ణ గౌడ్ ఫరూక్ మాసం మానస ప్రవళిక శశికళ నిర్మల నాహిత్ మహాలక్ష్మి స్వాతి జ్యోతి అనూష తదితరు ఉపాధ్యాయ ఉపాధ్యాయులు సహకరించి కార్యక్రమాన్ని విజయవంతం చేయడం జరిగింది

### గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి జన్మదిన సందర్భంగా



తొలి సమయం పెబ్బేరు సెప్టెంబర్ 20 సేవా పక్షం లో భాగంగాపెబ్బేరు మండలం పాతపల్లి చింతకుంటఆంజనేయస్వామి దేవాలయం ప్రాంగణం స్వచ్ఛభారత్ కార్యక్రమం మండల అధ్యక్షుడు నాగరాజ్ యాదవ్ ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది ముందుగా గౌరవ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ గారి పేరు మీద ఆంజనేయస్వామి దేవాలయంలో అర్చన చేయడం జరిగింది ఈ కార్యక్రమాన్ని ముఖ్య అతిథిగా స్థానిక సంస్థల జిల్లా కన్వీనర్ పురుషోత్తం రెడ్డి గారు బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్ గారు బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రాఘవేంద్ర గౌడ్ గారు కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వెంకటరామిరెడ్డి గారు పాతపల్లి వాస్తవ్యులు బిజెపి మండల ఉపాధ్యక్షులు దేవేందర్ నాయుడు గారు మండల ప్రధాన కార్యదర్శి గోవింద నాయుడు గారు సేవ పక్షం మండల కో కన్వీనర్ %న%. శ్రీనివాస్ గౌడ్ గారు ఆంజనేయులు గారు పాల్గొన్నారు

# విద్యార్థినీలతో బడిలో స్వయంగా ముందస్తుగా బతుకమ్మ వేడుకలు..

## ఎంపీపీ ఎస్ బలపాల.

తొలి సమయం సెప్టెంబర్ 20: బలపాల ప్రాథమిక పాఠశాలలో ఘనంగా బతుకమ్మ వేడుకలు నిర్వహించారు విద్యార్థినీలే స్వయంగా ఇంటి దగ్గర నుండి బతుకమ్మలు తయారు చేసి తీసుకో రావడం బతుకమ్మ పోటీలు నిర్వహించడం ఆకర్షణ ఆసక్తిని కనపర్చింది. ఈ పోటీలలో ఉత్తమ బతుకమ్మలు తయారుచేసిన విద్యార్థినిలు మహన్య, తనుశ్రీ, సహస్రలు ప్రధమ, ద్వితీయ, తృతీయ బహుమతులు గెలుచుకున్నారు. పాఠశాలలో పనిచేయుచున్న మమతా మేడం వారి కూతురి బర్త్డే సందర్భంగా బహుమతులు పాఠశాల ప్రధానోపాధ్యాయులు తేలుకుంట్ల సునీత చేతుల మీదుగా ప్రధానం చేయడం జరిగింది.

ఈ వేడుకలలో ఉపాధ్యాయ బృందం మమత, జ్యోతి, వినోద్



కుమార్, రామారావు, ప్రభాకర్ గార్లతో పాటు పిల్లల తల్లిదండ్రులు మరియు ఇతర మహిళలు పాల్గొన్నారు.

# కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ పర్యావరణ సంస్థ

### కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ పర్యావరణ సంస్థ

### పాఠశాల విద్యాశాఖ సంయుక్తంగా నిర్వహిస్తున్న

### యంగ్ ఎర్త్ లీడర్స్

### అడిషనల్ కలెక్టర్ లెనిన్ టొప్ప

%తొలి సమయం తొర్రూరు సెప్టెంబర్ 20 తొర్రూర్ మండలం, గుర్తూరు గ్రామంలో గల తెలంగాణ ఆదర్శ పాఠశాలలో %జ+=% సంస్థ సహకారంతో ఏర్పాటుచేసిన ఔషధ వనం, ఇంకుడు గుంత, కంపోస్ట్ పిట్, కిచెన్ గార్డెన్, జనరల్ ప్లాంటేషన్ వంటి కార్యక్రమాల ప్రారంభోత్సవంతో సందర్భంగా ప్రిన్సిపల్ నాగేశ్వర్ ఆధ్వర్యంలో పాఠశాల ఆవరణలో గల చెట్టుకు తల్లీ వృక్షంగా ప్రకటించి కార్యక్రమాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమానికి మహబూబాబాద్ జిల్లా అడిషనల్ కలెక్టర్ శ్రీ లెనిన్ టొప్ప %ూూూ% కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ పర్యావరణ సంస్థ ఫౌండర్ లక్ష్మారెడ్డి గారు, వందేమాతరం ఫౌండేషన్ ఫౌండర్ రవీందర్ రావు ముఖ్య అతిథులుగా పాల్గొనడం జరిగింది.

అడిషనల్ కలెక్టర్ లెనిన్ వత్సల్ మాట్లాడుతూ భూమాత కి మనము ఎంతో క్షోభని కలిగిస్తున్నామని పరిమితికి మించి సహజ వనరులను ఉపయోగించుకుంటున్నామని ఈ విధానాన్ని మార్చుకొని మనందరం భూమాతను గౌరవిస్తూ ఉన్న వనరులను తిరిగి ఉపయోగిస్తూ, పరిమితంగా వాడుకుంటూ భూమాతను బాధ్యతాయుతంగా కాలుష్య కోరల్లో చిక్కకుండా కాపాడుకోవాలి పిలిపించారు. అలాగే పర్యావరణహిత జీవన విధానాన్ని అలవర్చుకోవాలని స్టీల్ గ్లాస్ మరియు బాటిల్స్, చేతి సంచులు ఇతర



పర్యావరణాన్నికూల జీవనశైలిని పాటించాలని పేర్కొన్నారు.

ఫౌండర్ లక్ష్మారెడ్డి మాట్లాడుతూ పుడమి నాయకులు పర్యావరణ పరిరక్షణలో బాధ్యతాయుతంగా మెలగాలని సాటి విద్యార్థులను, గ్రామస్తులను చైతన్య పరిచి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని అన్నారు.

వందేమాతరం ఫౌండేషన్ ఫౌండర్ రవీందర్ రావు మాట్లాడుతూ నేటి జీవన విధానంలో భాగంగా క్రిమి సంహారక మందులు విచ్చల విడిగా వాడటం కారణంగా భూమి విషమయం అయ్యింది. ఈ రకంగా పండించిన పంటల ద్వారా వచ్చిన ఆహారం తినడం వల్ల మనిషికి అనేక రకాలైన దీర్ఘకాలిక వ్యాధుల బారిన పడుతున్నాడు. అలాగే మనిషి చేస్తున్న వికృత చేష్టల ద్వారా ఓజోన్ పొర కూడా దెబ్బతింటుందని ఎచ్చరించారు. ఇన్ని పర్యవసానాలు చూస్తూ పెరుగుతున్న ఈ విద్యార్థులు రేపటి రోజుల్లో పుడమి నాయకులుగా మారి భూమాతను కాపాడుకోవాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరికి ఉందని గుర్తుచేశారు.

పాఠశాల ప్రిన్సిపల్ నాగేశ్వర్ రావు గారు మాట్లాడుతూ యంగ్ ప్రోగ్రాంలో భాగంగా తమ పాఠశాలను ఎంపిక చేసుకొని వివిధ రకాల పర్యావరణ కార్యక్రమాలను చేపడుతూ విద్యార్థులని పర్యావరణ పరిరక్షణలో భాగస్వామ్యం చేస్తూ పర్యావరణ అవగాహన కల్పిస్తున్న సి.జి.ఆర్ సంస్థకి కృతజ్ఞతలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మెంటర్ టీచర్ కిరణ్ రెడ్డి, ఉపాధ్యాయులు ఉపాధ్యాయ బృందం ఎర్త్ లీడర్స్ విద్యార్థులు సి.జి.ఆర్ సంస్థ ప్రతినిధి రత్తం వెంకటేష్, యంగ్ ఎర్త్ లీడర్స్ ప్రోగ్రాం జిల్లా కోఆర్డినేటర్ నక్కెరకంటి జీవన్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పాలమూరు రంగారెడ్డి పై సాంకేతిక అవగాహన లేకుండా మాట్లాడడం సరికాదు

## వనపర్తి ఎమ్మెల్యే మేఘారెడ్డి

తొలి సమయం, వనపర్తి, సెప్టెంబర్ 20 . పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణంలో %దీ=ూ% నాయకులకు సాంకేతికపరమైన అవగాహన లేని మాటలు మాట్లాడుతున్నారని వనపర్తి శాసనసభ్యులు గౌరవ శ్రీ తూడి మేఘారెడ్డి విమర్శించారు . శనివారం హైదరాబాద్ గాంధీ భవన్లో ఏర్పాటుచేసిన ప్రెస్ మీట్ లో ఆయన పాల్గొని మాట్లాడారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు పూర్తయిందని 16-9-23 రోజున మోటర్లు ప్రారంభించామని ప్రజలంతా చెంబులు బిందెలు బకెట్లతో ఈ నీటిని తీసుకువెళ్లి ప్రత్యేక పూజలు చేసుకోవాలని సూచించిన నాయకుల హెలికాప్టర్ హైదరాబాద్ చేరక ముందే మోటర్ బంద పెట్టారని ఆయన అన్నారు. పాలమూరు రంగారెడ్డి నిర్మాణ విషయంలో పలుమార్లు చర్చకు రావాలని సవాలు విసిరిన నేటికి మాజీ మంత్రులు గానీ మాజీ ఎమ్మెల్యేలు గానీ ఎవరు స్పందించడం లేదన్నారు. పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు నిర్మాణంలో గత ప్రభుత్వం 27 వేల 360కోట్లు ఖర్చు చేసిన ఏ ఒక్క ఎకరాకు నీళ్లు ఇవ్వలేదని విమర్శించారు

. ప్రాజెక్టు నిర్మాణ విషయంలో వారి అవగాహనరాహిత్యం ఎలా ఉందంటే పాలమూరు రంగారెడ్డి ప్రాజెక్టు మొదటి పంపు నిర్మాణాలు పూర్తికాకముందే చివరి పంపు నిర్మాణానికి టెండర్లు పిలవడం విడ్డూరమన్నారు



. గౌరవ ముఖ్యమంత్రి మాన్యశ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు పదవి బాధ్యతలు చేపట్టిన అనంతరం

. బడ్జెట్లో పాలమూరు రంగారెడ్డి నిర్మాణానికి ప్రత్యేక నిధులు కేటాయించి స్టేజి 1 స్టేజి 2 స్టేజి 3 ల ప్రకారం స్టేజీల వైజ్ గా పనులు చేపడుతున్నారని ఆయన పేర్కొన్నారు

. నార్లపూర్ నుంచి ఎదుల రిజర్వాయర్ వరకు 15 లక్షల క్యూసెక్కుల హార్డ్ రాక్ వచ్చిందని ఇందుకు సంబంధించి రూ. 450 కోట్ల రూపాయలు పెండింగ్లో పెట్టారని ఆయన తెలిపారు

. నార్లాపూర్ ఏదుల, వట్టెం, కర్వేనా నిర్మాణాల పై రూ.6,868 కోట్లు ఖర్చు చేసి కేవలం కమిషన్లు దండుకున్నారే తప్ప రైతులకు ల్యాండ్ ఆక్వేవేషన్ డబ్బులు కూడా ఇవ్వలేదని ఆయన అన్నారు.

. అప్పటికి ఇప్పటికీ ఉన్న రేట్లకు పాలమూరు రంగారెడ్డి ప్రస్తుతం పూర్తి కావాలంటే ప్రస్తుత రేట్ల ప్రకారం దదాపు రూ.65 వేల కోట్లు ఖర్చువుతుంది అన్నారు.. పాలమూరు రంగారెడ్డి, కాళేశ్వరం నిర్మాణాలపై లక్షల కోట్లు ఖర్చు చేసిన ఒక్క ఎకరానికి నీళ్లు రాలేదన్నారు

. నేటికీ గత కాంగ్రెస్ ప్రభుత్వంలో నిర్మించిన ప్రాజెక్టుల ద్వారానే గొలుసుకట్టు నీటి ద్వారానే ఆయకట్టుకు నీరందుతుందన్నారు. రెండు కోట్ల 80 వేల మెట్రిక్ టన్నుల వరి ధాన్యం పండింది. ప్రాజెక్టులపై ఎలాంటి అవగాహన లేని నాయకులు నేడు ప్రజల మధ్యకు వెళ్లి ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారన్నారు.. మొగోడివైతే మగతనం ఉంటే అని మాట్లాడే %నీతీ% నవంబర్ 30న ఒకసారి, ఏప్రిల్ లో మరోసారి రేవంత్ రెడ్డి గారి మగతనం ఏంటో చూశాడని ఇంకా నమ్మకం లేకపోతే నేరుగా వస్తే మా ముఖ్యమంత్రి గారి మగతనం ఏంటో చూయిస్తారని ఎమ్మెల్యే సవాల్ విసిరారు.. గ్రూప్ -1 అభ్యర్థుల పట్ల నిందారోపణలు చేసిన కేటీఆర్ పై వనపర్తి లోనే మొట్టమొదటిగా పోలీసులకు ఫిర్యాదు చేశామని.. అహర్నిశలు కష్టపడి ర్యాంకులు సాధించిన విద్యార్థులకు కేటీఆర్ వెంటనే క్షమాపణ చెప్పాలని ఆయన డిమాండ్ చేశారు.

. కుటుంబ సభ్యుల్లోనే దయ్యాల పార్టీ అంటూ చెల్లి ఒకపక్క చెబుతున్న బావా బామ్మర్దుల కు అర్థం కావడంలేదని ముందు మీ కుటుంబ కలహాలు తెంచుకొని ప్రజల ముందుకు రావాలని ఆయన సూచించారు.

# సుజాతనగర్ పి ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముందుగా బతుకమ్మ సంబరాలు..

తొలి సమయం భద్రాద్రి కొత్త గూడెం / సుజాతనగర్ న సెప్టెంబర్20:

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సుజాతనగర్ మండల కేంద్రంలోని పీ ఎం శ్రీ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ముందుగా బతుకమ్మ సంబరాలు ఘనంగా నిర్వహించుకున్నారు ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు ప్రతి ఒక్కరు బతుకమ్మ పాటలతో ఆటలు ఆడి పాటలు పాడి ఉత్సాహంగా పండుగ వాతావరణం లో నిర్వహించుకున్నారు తీరక్క పోలను తీసుకువచ్చి బతుకమ్మను పేర్చి మధ్యలో గౌరమ్మను పెట్టి భక్తిశ్రద్ధలతోటి ఆటపాటలతో ఉత్సాహభరితంగా ఘనంగా బతుకమ్మ సంబరాలు జరుపుకున్నారు ఈ సందర్భంగా ప్రధానోపాధ్యాయురాలు కె పూర్ణమ్మ మాట్లాడుతూ సంస్కృతికి సాంప్రదాయాలకు నిలువుటద్దం మన పండుగలని పండుగల ద్వారా విద్యార్థులు సంస్కృతి సాంప్రదాయాలు నేర్చుకోవాలని వారు అన్నారు బతుకమ్మ పాటలతో పాఠశాల ప్రాంగణం మొత్తం కూడా బతుకమ్మ సంబరాలతో అంబరాన్ని అంటాయి ఈ కార్యక్రమంలో విద్యార్థిని విద్యార్థులు ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు స్కూల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు



దిన పత్రిక
తొలి సమయం
ఆదివారం 21 సెప్టెంబర్ 2025

# పెద్ద అందగత్తెలకు..





ఇప్పుడంతా యమా స్పీడు.. ఇంటర్నెట్ అయినా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అయినా. అన్నీ కాస్త ఓవరే. సినిమా డైలాగుల నుంచి సిల్లీ పంచుల దాకా అన్నిట్లోనూ రాజ్యమేలుతున్నది అతే. ఉయ్ వాంట్ దట్ అతి... అన్నది నేటి యూత్ మాట. **పెద్ద అందగత్తెలకు..** ఇప్పుడంతా యమా స్పీడు.. ఇంటర్నెట్ అయినా ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్ అయినా. అన్నీ కాస్త ఓవరే. సినిమా డైలాగుల నుంచి సిల్లీ పంచుల దాకా అన్నిట్లోనూ రాజ్యమేలుతున్నది అతే. ఉయ్ వాంట్ దట్ అతి అన్నది నేటి యూత్ మాట. నగల్లోనూ అదే దారి. ఓవర్‌సైజ్డ్ లాకెట్ ఇప్పుడు ఆభరణాల అడ్డాలో కొత్తకొమ్మ. నగ ఏదైనా లాకెట్ మరీ పెద్దగా ఉండటమే వీటి ప్రత్యేకత.అతివ అలంకారంలో అగ్రతాంబూలం ఆభరణాలదే. అందుకే అందులో ఎన్నో రకాలు, ఎన్నెన్నో డిజైన్లు. కాసులపేరు నుంచి కాలిమెట్టెల దాకా, వడ్డాణం నుంచి వేలి ఉంగరం దాకా ఎప్పటికప్పుడు కొత్తకొత్తగా ముస్తాబవుతుంటాయి. కాబట్టి డిజైనర్లు ఏ కొత్త ప్రయోగాన్నయినా ముందుగా నగలపైనే చేస్తారు. అందులోనూ మరీ ముఖ్యంగా కలకంఠి కంఠాన్ని అలంకరి ంచే కంఠాభరణాలలో లెక్కకు మిక్కిలి వైవిధ్యాలు సృష్టిస్తుంటారు. సన్నటి గొలుసు నుంచి రాణీ హారాల దాకా ఎన్నెన్నో చిత్రాలు చెక్కుతుంటారు. ఇక, ఇప్పుడు ఇందులోనే భారీ లాకెట్లను ప్రయోగానికి ఎన్నుకున్నారు. గగనతలాన రాకెట్లలాగే ఇది కూడా మార్కెట్‌లో రివ్వున ఎగసింది. అతివ మదిలో మెరిసింది. ఇంకేం, సాదా బంగారు నగల నుంచి రాళ్ల గొలుసుల దాకా అన్నిటా ఓవర్ సైజ్డ్ లాకెట్లు కళ్లనిండుగా కనిపిస్తున్నాయి. చూడగానే కొంత ప్రత్యేకంగా, మరింత చిత్రంగా దర్శనమిస్తున్నాయి. ముఖ్యంగా టెంపుల్ జువెలరీలో ఇవి ఎక్కువగా తయారవుతున్నాయి. ఏ వేడుకలోనో వీటిని చూసిన దగ్గరివారు, కాస్త ఓవర్ అయిందేమో% అని అన్నా, ఉయ్ వాంట్ దట్ అతి%ి%ా% అనేస్తున్నారు అతివలు.



# డప్పు కళామతల్లులు!



ఈ అమ్మలు.. ఆదితాళం అంతరించిపోకుండా నడుంబిగి ంచారు. అనాది వాయిద్య కళకు ప్రాణం పోసేందుకు గజ్జెకట్టి చిర్రె, చిటికెనతో బరిలోకి దూకారు. 'ఝూం తక్ నకనఖ.. ఝూం తక్ నకనఖ.., ధన్నాక్ మిన్నాక్.. ధన్నాక్ మిన్నాక్, తరిగిడ తరిగిడ.. తరిగిడితా' అంటూడప్పు వరుసలపై పట్టు సాధించారు. 'జజ్జనకరి జనారె..' శబ్దాలకు లయబద్ధంగా చిందులేస్తున్నారు. అది అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుక.. ఆ రోజు రాజ్‌భవన్ దేదీప్యమానంగా వెలుగుతున్నది. చుట్టూ వందలమంది.. వేదిక పక్కనే అతిథులు. వివిధ రంగాల్లో నిష్ణాతులైన మహిళలు. ఆ పక్కనే గరిడేపల్లి మండలానికి చెందిన మహిళా డప్పు బృందం. వ్యాఖ్యాతల నుంచి పిలుపు వచ్చిన వెంటనే.. వేదికమీదికి దూసుకెళ్లారు. వారు కొట్టే డప్పు దరువు.. గజ్జెకట్టి ఆడే చిందు, ఒళ్లు గగుర్పొడిచే విన్యాసాలు చూసి కరతాళ ధ్వనులు మారుమోగుతున్నాయి. కాలిపాదాలు లయబద్ధంగా చప్పుడు చేస్తున్నాయి. ఆ ప్రశంసలకు ఆ కళామతల్లుల కండ్ల వెంట ఆనంద బాష్పాలు. కారణం.. 'మొగుళ్లను, పిల్లలను వదిలేసి ఈ డప్పులేంది? ఈ తిరుగుడేంది? ఆ గెంతుడేంది?', 'నువ్ కులంకాని కులంల జేరి, అట్ల డప్పు కొడుతుంటే మనోళ్లు మస్తు బాధవడుతుర్రు', 'చెక్క బజన్లు పోయినయ్.. కోలాటాలు పోయినయ్.. ఇప్పుడు డప్పుకొచ్చిందా యవ్వారం'.. ఇలాంటి ఎన్నో సూటిపోటి మాటలతో చిల్లులు పడిన గుండెలకు ఆ చప్పట్లు ఊరటనిచ్చాయి. ఆ రోజు సామాజిక మాధ్యమాలు, న్యూస్ చానెళ్ల ద్వారా ఆ కార్యక్రమాన్ని వీక్షించిన గరిడేపల్లి చుట్టుపక్కల గ్రామాల మగవారి నోళ్లు దెబ్బకు మూత పడ్డాయి. 'శెభాశ్ మనూరి పేరు నిలబెట్టారు.. డప్పు కళకు కొత్త ఊపిరులిచ్చారు' అంటూ గేలి చేసిన నోళ్లే పొగుడుతుంటే ఆ కళామతల్లులు సంబురంతో పొంగిపోయారు. అదో జీవితకాల జ్ఞాపకం.

**వాద్యకళ సారథులుగా..**

వీళ్లంతా పొలం పనులు చేసుకుంటూ.. రేల పాటలు పాడుకునే సాధారణ మహిళలు. ఒకప్పుడు గరిడేపల్లి మండలంలో డప్పు కళ ఓ వెలుగు వెలిగింది. పుట్టుక నుంచి చావు వరకు ఏది జరిగినా డప్పు దరువు వినిపించాల్సిందే. అలాంటిది తోలు డప్పులు అంతరించినయ్. డప్పులు కొట్టేవారే కరువయ్యారు. నాడు వందల సంఖ్యలో ఉన్న డప్పు కళాకారులు నేడు పదుల సంఖ్యలోకి వచ్చారు. పొలం పనుల సమయంలో అంతరించిపోతున్న ఈ కళ గురించి చర్చించేవాళ్లు. సేద్యం పనులకు ముఠాలు కట్టినవారే.. డప్పు కళను బతికించుకునేందుకు కూడా బృందాలుగా ఏర్పడే ఆలోచన చేశారు. ఉన్న ఊరి నుంచి పొరు గూరికి పొలం పనులకు వెళ్లినప్పుడు కూడా ఇదే చర్చ. ఆ చర్చల్లో భాగమైన పొరుగూరి స్త్రీలు కూడా డప్పు బృందాలుగా ఏర్పడాలని నిర్ణయించారు. డప్పు నేర్పే గురువుల కోసం వెతుకుతున్న క్రమంలో గరిడేపల్లి మండలం అప్పన్నపేట గ్రామానికి చెందిన సతీశ్ తారసపడ్డారు. అంతరించిపోతున్న కళను బతికించు కోవాలని తపిస్తున్న సతీశ్‌కు.. నిండైన ఉత్సాహంతో ఉన్న మహిళల నుంచి పిలుపురావడంతో ఉచితంగానే డప్పు కళ నేర్పేందుకు ఒప్పుకొన్నారు. ఉదయం కూలి.. రాత్రి విద్య ఈ మహిళలంతా ఉదయం కూలిపనులకు వెళ్లి.. రాత్రిపూట డప్పు నేర్చుకునేవారు. పీటలు, చెక్కలపై మొదలైన ప్రస్థానం.. నేడు రాజ్‌భవన్, రవీంద్రభారతి వేదికలపై ప్రదర్శించే స్థాయికి చేరింది. తమ భర్తల సహకారంతో విద్య నేర్పే గురువుకు వంతులవారీగా భోజనం ఏర్పాట్లు చేసేవారు. చెమ టోడ్చిన కష్టం నుంచి మిగిలిన సొమ్మును గురుదక్షిణగా ఇచ్చేవారు. ఒక ఊరితో మొదలైన ఈ డప్పు కళ ప్రస్థానం.. క్రమంగా చుట్టుపక్కల గ్రామాలకూ పాకింది. కులాలకు అతీతంగా మహిళలు డప్పు కళను నేర్చుకునేందుకు ముందుకొచ్చారు. ఒక్కో గ్రామం నుంచి సుమారు 20 మంది వరకు మహిళలు డప్పు విద్యను నేర్చుకున్నారు. రాత్రి నేర్చుకున్న విద్యను.. వరుసలను ఉదయం పనుల్లో వల్లెవేసేవారు. క్యారేజీలపై దరువులు ప్రాక్టీస్ చేసేవారు.

**8 గ్రామాల నుంచి..**

డప్పు కళను ఇప్పటివరకు పురుషులే అభ్యసించారు. అయితే, అంతరించిపోతున్న కళను బతికించుకునేందుకు, దేశవ్యాప్తంగా ప్రచారం కల్పించేందుకు డప్పు గురువు సతీశ్ తొలి సారిగా పురుషులకు దీటుగా మహిళా డప్పు బృందాన్ని తయారుచేశారు. వీరిలో కోలాటాలు నేర్చుకునే మహిళలు సైతం, కుల మతాలకు అతీతంగా జతకలవడంతో అనతి కాలంలోనే గరిడేపల్లి మండలంలోని ఎనిమిది గ్రామాల నుంచి సుమారు 200 మంది మహిళా డప్పు వాయిద్యకారులు సిద్ధమయ్యారు. ప్రత్యేక బృందంగానూ ఏర్పడ్డారు. హైదరాబాద్‌లోని ప్రముఖ డప్పు ఆర్టిస్టు అందె భాస్కర్ వీరికి ప్రోత్సాహం అందిస్తుండటంతో తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా ప్రదర్శనలు ఇస్తున్నారు. తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ మామిడి హరికృష్ణ.. రవీంద్రభారతిలో జరిగే కార్యక్రమాలకు ప్రత్యేకంగా ఆహ్వానించి ప్రోత్సహిస్తున్నారు. ఆ గౌరవానికి, గుర్తింపునకు మురిసిపోయి.. స్వయంగా భర్తలే డబ్బులిచ్చి ప్రోగ్రాములకు పంపుతున్న సంఘటనలూ ఉన్నాయి. సమయానికి తిన్నా.. తినకపోయినా కళను బతికించాలనే ఆశయం నరనరాన కనిపిస్తున్నదా నారీమణులలో! ఆ తపనే డప్పు కళకు పట్టం కట్టేలా చేసింది.

**సాంస్కృతిక సారథి ద్వారా గుర్తిస్తే మేలు**

సమాచారానికి, సంబురానికి ప్రతీక డప్పు. దరువు చెవినపడితే.. కాళ్లు తాళం వేస్తాయి. అప్రయత్నంగా ఒళ్లు పరవశిస్తుంది. కొందరికి శిగమొస్తుంది. అంత గొప్పకళ మాకు అబ్బింది. కళను బతికించాలన్న మా పట్టుదలే అందుకు కారణం. మా కంఠంలో ఊపిరున్నంత వరకు డప్పు కళను బతికిస్తాం. మా పిల్లలకు కూడా నేర్పి, బాల దళాలను తయారుచేస్తున్నాం. అయితే, మాకు ప్రభుత్వం తరఫున మరింత ప్రోత్సాహం ఉంటే మంచిగుంటది. సాంస్కృతిక సారథి నుంచి కొలువులిప్పిస్తే ఎంతో మేలు జేసినోళ్లు అవుతరు. మా బిడ్డలకు కూడా ధోకా ఉండదు. సీఎం సారు దృష్టిపెడ్తరని ఆశ.

# పిల్లల కోసం సరికొత్త అక్షర లోకాన్ని సృష్టించిన శ్రీవిద్య





'పిల్లల కోసం సరికొత్త అక్షర లోకాన్ని సృష్టించారామె. ఆకర్షణీయమైన రంగులు, అందమైన బొమ్మలతో పిల్లల మనసులు దోచేలా, కంటికి ఇంపుగా అక్షరాలను అలంకరించి చిన్నారుల ముందుకు తెచ్చారు. రామాయణం, భారతం వంటి ఇతిహాసాలను.. దసరా, దీపావళి, సంక్రాంతి తదితర పండుగలను ఇతివృత్తాలుగా తీసుకుని ముచ్చటైన పుస్తకాలను ముద్రిస్తున్నా 'పిల్లల కోసం సరికొత్త అక్షర లోకాన్ని సృష్టించారామె. ఆకర్షణీయమైన రంగులు, అందమైన బొమ్మలతో పిల్లల మనసులు దోచేలా, కంటికి ఇంపుగా అక్షరాలను అలంకరించి చిన్నారుల ముందుకు తెచ్చారు. రామాయణం, భారతం వంటి ఇతిహాసాలను.. దసరా, దీపావళి, సంక్రాంతి తదితర పండుగలను ఇతివృత్తాలుగా తీసుకుని ముచ్చటైన పుస్తకాలను ముద్రిస్తున్నారు చందమామ కథలను కార్టూన్ నెట్‌వర్క్‌లు మింగేశాయి. బాలమిత్ర పుస్తకాలకు హోమ్‌వర్క్‌లు శత్రువుగా మారాయి. దీంతో పిల్లల కథలు కనుమరుగు అయిపోయాయి. మొత్తంగా బాల సాహిత్యం అటకెక్కింది. ఆ కమ్మని జ్ఞాపకాలకు '%ఖుజూఅఎఎశీశీఎ.ఎశీఎ%' పేరుతో మళ్లీ ప్రాణం పోస్తున్నారు శ్రీవిద్య. ఈమె రూపొందించిన తొలి తెలుగు పర్సనలైజ్డ్ బొమ్మల కథల పుస్తకాలు పిల్లలను నవ్విస్తాయి. ఏడ్పిస్తాయి. ఆలోచింపజేస్తాయి. ప్రస్తుతం మార్కెట్‌లో ఉన్న పుస్తకాలకు ఎపిక్ బుక్స్ పూర్తిగా భిన్నమనీ, ఫోన్ అలవాటు నుంచి పిల్లల దృష్టిని మళ్లించేందుకు ఇవి ఎంతగానో దోహదపడతాయని శ్రీవిద్య గర్వంగా చెబుతున్నారు.

**విదేశాల నుంచి తిరిగొచ్చి..**

ముళ్లపూడి శ్రీవిద్య స్వస్థలం భద్రాచలం. చాలా సంవత్సరాల క్రితమే వీరి కుటుంబం హైదరాబాద్‌లో స్థిరపడింది. పెండ్లి తర్వాత భర్త వాసుతో అమెరికా వెళ్లారు. ఎనిమిదేండ్లు అక్కడే ఉన్నారు. వీరికి ఇద్దరు పిల్లలు. ప్రస్తుతం గచ్చిబౌలిలో ఉంటున్నారు. తన పిల్లలకు మంచిమంచి కథలు చెబుదామని పుస్తకాల కోసం ఎన్నోచోట్ల వెతికారు శ్రీవిద్య. కానీ, ఎక్కడా నాణ్యమైన బాల సాహిత్యం దొరకలేదు. దీంతో, చాలా నిరాశగా అనిపించింది. పిల్లల కోసం తానే మంచి కథల పుస్తకాలను అందుబాటులోకి తెస్తే ఎలా ఉంటుందనే ఆలోచన వచ్చింది. అక్కడితో ఆగిపోకుండా.. 'హనుమంతునితో సాహసయాత్ర-ఒక దీపావళి కథ' పేరుతో తొలి తెలుగు పర్సనలైజ్డ్ బొమ్మల కథల పుస్తకాన్ని తెచ్చారు. పుస్తకాన్ని ఆర్డర్ చేసిన చిన్నారినే ముఖ్యపాత్రగా తీసుకుని కథ నడిపిస్తారు. దీంతో హనుమంతునితో సాహసయాత్ర చేసినట్టు, రాముడికి యుద్ధంలో సహాయపడినట్టు, రావణుడి మీద గెలిచినట్టు.. కలల లోకంలో విహరించిన అనుభూతిని కలిగిస్తారు. దీంతో పిల్లలు ఆనందపడిపోతారు. మళ్లీ మళ్లీ చదువుతారు. నేస్తాలతోనూ చదివిస్తారు. అలా పుస్తకాలతో స్నేహం ఏర్పడుతుంది. అదే అనుబంధంగా మారుతుంది.

**ఆకర్షించే రంగుల్లో**

పిల్లల కోసం కథలు రాయడం ఒక ఎత్తయితే, ఆ కథలకు బొమ్మలు గీయడం మరో ఎత్తు. అందులోనూ ఆ బొమ్మలు చిన్నారులను ఆకర్షించేలా రకరకాల రంగుల్లో ఉండాలి. పెద్దగా కనిపించాలి. భాష విషయానికొస్తే.. ప్రాస అదనపు ఆకర్షణ అవుతుంది. 'మా ఇద్దరు పాపలకు కథలు చెప్పేటప్పుడు ఎలా చెబితే బాగా అర్థమవుతుంది? భాష ఎలా ఉండాలి? అనే కోణంలో చాలా అధ్యయనం చేశాను' అంటారు శ్రీవిద్య. చాలా కథలకు శ్రీవిద్య భర్త వాసు కథా కథనాలను అందించారు. బొమ్మలు వేసే బాధ్యత మాత్రం ఆమే తీసుకున్నారు. పిల్లల ఆలోచనా విధానాన్ని అర్థం చేసుకుని.. అందుకు తగ్గట్టుగా, మనసుకు హత్తుకునేలా బొమ్మలు గీయడానికి చాలా శ్రమపడాల్సి వచ్చిందంటారు శ్రీవిద్య. తాను బీటెక్ చదివి ఉండటం, అందులోనూ సాఫ్ట్‌వేర్ రంగం గురించి తెలిసి ఉండటం వల్ల.. ఆ సాంకేతిక పరిజ్ఞానం కంప్యూటర్‌లో బొమ్మలు గీసేందుకు దోహదపడిందని వివరిస్తారామె.

**విదేశాల నుంచీ ఆర్డర్లు..**

పిల్లలతోపాటు వారి తల్లిదండ్రుల నుంచీ ఎపిక్ బుక్స్ తొలి ప్రచురణ పట్ల సానుకూల స్పందన వచ్చింది. దీంతో మరో ఐదు పుస్తకాలను అందుబాటులోకి తెచ్చారు శ్రీవిద్య. భారతీయ సంస్కృతీ సంప్రదాయాలతో పాటు దీపావళి, సంక్రాంతి పండుగల విశేషాలతో పుస్తకాలను ముస్తాబు చేశారు. ఈ రచనలను ప్రవాసులు మరింత ఇష్టపడుతున్నారు. అమెరికా, యూరప్, ఆస్ట్రేలియాల నుంచి ఆర్డర్లు ఎక్కువగా ఉంటున్నాయి. ఆర్డర్ అందిన వారం రోజుల్లోనే చేరేలా ఏర్పాట్లు చేస్తున్నారు. అల్లు అర్జున్, సోనూసూద్, స్వప్నాదత్ కోరికోరి ఎపిక్ బుక్స్ తెప్పించుకున్నారని ఆనందంగా చెప్పారు శ్రీవిద్య. త్వరలోనే హిందీ, బెంగాలీ, తమిళ, మలయాళ, కన్నడ భాషల్లోనూ వీటిని అందుబాటులోకి తేవాలన్నది ఆమె ఆలోచన.

## దేవీ శరన్నవరాత్రి ఉన్నతవాల ప్రత్యేక ఆహ్వానం



% తొలి సమయం పెబ్బేరు సెప్టెంబర్ 20పెబ్బేరు పట్టణంలోని శ్రీశ్రీశ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఈ నెల 22 నుంని అక్టోబరు 2వ తేదీ వరకు అంగరంగ వైభవంగా జరగనున్న దేవీ శరన్నవరాత్రి ఉత్సవాలకు పెబ్బేరు మండల పత్రిక మరియు మీడియా మిత్రులు హాజరై మధ్యాహ్నం, రాత్రి వేళల్లో జరిగే పూజా, బతుకమ్మ కార్యక్రమములకు హాజరై ప్రతిరోజు వార్తలు కవర్ చేయగలరని సవినయంగా కోరడమైనది. మధ్యాహ్నం భోజనం, రాత్రికి అల్పాహారానికి సైతం మిత్రలకు ప్రత్యేక ఆహ్వానం పలుకుతున్నాము.
ఇట్లు.ఆర్యవైశ్య పట్టణ, మండల, మహిళ, యువజన సంఘం..

## ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా బతుకమ్మ సంబరాలు.



తొలి సమయం పెబ్బేరు సెప్టెంబర్ 20ప్రభుత్వ డిగ్రీ కళాశాల పెబ్బేరు నందు , వివిధ రకాల పువ్వులతో బతుకమ్మను విద్యార్థినీలు రూపొందించడం జరిగింది, విద్యార్థిని విద్యార్థులు కళాశాల సిబ్బందితో బొడ్డెమ్మలు ఆటపాటలతో , కోలాటాలతో, ఆలరించారు. విద్యార్థులందరూ సంతోషంగా , ఆనందంగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో. కళాశాల ప్రిన్సిపల్ వెంకట ప్రసాద్, అధ్యాపకులు నరసయ్య, ఆరిఫ్, కురుమయ్య, శశివర్ధన్, వెంకటయ్య,బోధినేతర సిబ్బంది పాల్గొన్నారు

## దంతాలపల్లి మండలంలో సెయింట్ మేరీ స్కూల్లో బతుకమ్మ సంబరాలు



తొలి సమయం దంతాలపల్లి సెప్టెంబర్ 20:దంతాలపల్లి మండల కేంద్రంలోని సెయింట్ మేరీ పాఠశాలలో ముందస్తుగా బతుకమ్మ సంబరాలను పాఠశాల విద్యార్థినిల మరియు ఉపాధ్యాయురాల సమక్షంలో అంగరంగ వైభవంగా ఆటపాటలతో నిర్వహించినారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయుడు బాతుల మొగిలి మాట్లాడుతూ, ప్రతి ఏటా తెలంగాణలో బతుకమ్మ పండుగ, పూల పండుగ ఎంతో వైభవంగా జరుపుకుంటారనీ, దసరాకు ముందు తొమ్మిది రోజులు బతుకమ్మను వివిధ రకాల పూలతో అలంకరించి గౌరీ దేవిని పూజ చేస్తూ పాటలు పాడుతూ జరుపుకుంటారని అన్నారు. ఈ పండుగ సందర్భంగా పాఠశాలకు సెలవులు ప్రకటించామని ఆయన తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో ఉపాధ్యాయులు పుష్పలత ,స్వరూప ,జీవన్, మహేష్, శ్రీనివాస్, శిరీష ,వెన్నెల మరియు పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

TEL TEL RNI NO 12283 VEMULA AYODHYA RAMULU TOLI PODDU PUBLICATIONS AND PRINTERS
GRAPHICS H-NO 1-6-155/43/45/4 NANDI NAGAR POST : MANDAL DIST : MAHABUBABAD TELANGANA STATE INDIA PIN CODE 506